మనం
గోదావరి జిల్లాలు
ఆదివారం | 7 | జనవరి | 2018 | పేజీలు : 12



ఆదాయం తక్కువ..! ఖర్చు ఎక్కువ..!

2 లో

అభివృద్ధి మాత్రం జోడుగుర్రాల్లా పరుగెడుతోంది

రాష్ట్ర కార్మిక శాఖామంత్రి పితాని సత్యనారాయణ



సెంటర్‌స్ప్రెడ్‌లో

మొదలైన సంక్రాంతి సంబరాలు

- విచ్చలవిడిగా వాహనాలు
- ఆటోలలో తరలిస్తున్న ఇనుప చువ్వలు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
- పట్టించుకోని అధికార యంత్రాంగం



తప్పెవరిది?

మనం ఏలూరు సిటీ : నగరంలో విచ్చలవిడిగా రవాణా వాహనాలు నడుపుతూ అటు వాహన చోదకులకు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే మోటార్ వాహన చట్టం ప్రకారం వాహనాలను రెండు భాగాలుగా విభజించారు. 1 వాహనాలు రావాలనే తర వాహనాలు రవాణా వాహనాలు వీటిలో ఇతర వాహనంలో ప్రయాణికులను తరలించవచ్చు. ఇవి తెలుపురంగు నంబర్ పేట పసుపు రంగు నెంబర్ ప్లేట్లను కలిగి ఉంటాయి. ఈ క్రమంలో తెలుపురంగు నెంబర్ పేర్లు కలిగి ఉన్న వాహనాలను నడిపేందుకు లైట్ మోటర్ వెహికల్ లైసెన్సు ఉంటే సరిపోతుంది. అదే పసుపు రంగు నంబర్ ప్లేట్లను కలిగిన రవాణా వాహనాలను నడిపేందుకు మాత్రం బ్యాడ్జీ తప్పనిసరిగా ఇక రవాణా వాహనాల విషయానికి వస్తే వసుపు రంగు నెంబర్లను కలిగి సరుకు తరలించేందుకు వినియోగిస్తారు ఇందుకుగాను వారు ప్రత్యేకంగా రోడ్డు ట్యాక్సు చెల్లిస్తారు కానీ జిల్లాలో ఈ వ్యవహారం చాలా భిన్నంగా నడుస్తుంది. రవాణా వాహనాలు రవాణా చేస్తుండగా రవాణా ఇతర వాహనాల్లో

మిగతా 2లో...

మార్చి నుంచి పెళ్ళి కానుక

- రాష్ట్రాన్ని అగ్రగామికి తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు
- ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చుతాం
- ప్రత్తిపాడు గ్రామ సభలో మంత్రి లోకేష్



సెంటర్‌స్ప్రెడ్‌లో



మన్యంలో విస్తృతంగా కల్వర్టుల తనిఖీలు



రాజవొమ్మంగి, మనం న్యూస్ : తూర్పుగోదావరిజిల్లా ఏజెన్సీ రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగిలో , రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శనగసెట్టి రవికుమార్ ఆధ్వర్యంలో రాజవొమ్మంగి పోలీసు స్టేషన్ పరిధిలోని రోడ్డుకు ఇరువైపులా కల్వర్టు తనిఖీలు నిర్వహించారు, ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజనశాఖమంత్రి నక్క ఆనంద్ బాబుల పరియటన నేపథ్యంలో ఎటువంటి సంఘటనలు చోటుచేసోకుండా ముందస్తుగా తనిఖీలు నిర్వహించారు, ఈకార్య క్రమంలో హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ తదితరులుపాల్గొన్నారు..

లయన్స్ సేవలు ఇతోధికం

- రూ.4లక్షల వ్యయంతో 50 మెగా సేవా కార్యక్రమాలు
- కమిషనర్ విజయరామరాజు



రాజమహేంద్రవరం, మనం న్యూస్ : గోదావరి నీళ్ళు త్రాగినవారు పలు సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకుంటారని నగర కమీషనర్ వేగేశ్న విజయరామరాజు, ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ చేస్తున్న సేవలను వారు కొనియాడారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరంలో ఉన్న 50 మున్సిపాల్ లయన్స్ దత్తత తీసుకున్న 10 ఎలిమెంటరీ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పనిచేస్తున్నాయని, మిగిలిన 40 పాఠశాలలను దత్తత తీసుకోవాలనుకోవాలన్న ఆలోచన వారికి కలగడం చాలా ఆనంద దాయకమని తెలిపారు. అలాగే ప్రతీ పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు పౌష్టికాహారం కొరకు తాజా కాయగాయలు పండించే విధంగా మున్సిపల్ పాఠశాల ఆవరణలో మొక్కలు వేయించాలని సూచించారు. అలాగే లయన్స్ చేస్తున్న సేవలు పలువురికి స్ఫూర్తి దాయకంగా నిలుస్తాయన్నారు. అనంతరం లయన్స్ జిల్లా గవర్నర్ డిఎస్ఎస్‌వి వర్మ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో రూ. 4లక్షలతో 50మెగా కార్యక్రమాలు చేపట్టిన లయన్స్ ప్రెసిడెంట్ బొమ్మన భారతి, కార్యదర్శి కొత్త విజయ, చార్టర్ ప్రెసిడెంట్ మాటూరి మంగతాయారు ల నేతృత్వంలో నగరంలో ఉన్న పలు హాస్టల్స్ విద్యార్థులకు, వృద్ధులకు, బీరువాలు, మంచాలు, వస్త్రాలు, రగ్గులు అందజేశారు. అలానే స్వయం ప్రతిపత్తి చేసుకునే మహిళలకు కుట్టుమిషన్లను వితరణ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం కమీషనర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా నగరంలో ఉన్న 50 మున్సిపాల్ పాఠశాలలకు వంట పాత్రలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో మాటూరి రంగారావు, నాళం నరసింహారావు, సుమ, కొత్త బాలమురళీకృష్ణ, విజయ, మావూరి నరసింహరావు, విజయలక్ష్మీ, ముప్పన నివేదిత, కక్కిరాల అన్నపూర్ణ, కొల్లూరి కమల, జి మాధవీలత, గ్రంధి వసంతకుమారి, జె. శారత, కంఠమణి, విజయలక్ష్మీ, బివివిఆర్ పద్మావతి, వై సంధ్య, సిహెచ్ సత్య, కొయ్యన కుమారి, ద్వారా పార్వతీ సుందరి, ఎస్ బాలకుమారి, ఎస్‌వివి సత్యనారాయణ, నేరేళ్ళ జయశ్రీ, మూటూరి సిద్ధార్థ, తాటిపాక శ్రీహరిరావు, కార్పొరేటర్లు, అడ్డాల ఆదినారాయణ, నాళం పద్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

..మొదటి పేజీ తరువాయి

కూడా సరుకును విచ్చలవిడిగా రవాణా చేస్తున్నారు. నగరంలో మొత్తం 1500 మంది 500 రవాణా వాహనాలు ఉండగా, నాలుగు వేల పైబడి రవాణా వాహనాలు ఉన్నాయి. వీటిలో ప్రయాణి కులనే కాకుండా ఎదురులేకుండా ఇనుప చువ్వలు బట్టలను సిమెంటు బస్తాలను ప్లాస్టిక్ డబ్బాలు రేషన్ బియ్యం వంటివి యథేచ్ఛగా రవాణా చేస్తున్నారు. పలుమార్లు ఫిక్స్ రవాణా వాహనాల యజమానులు డ్రైవర్లు పాత రవాణా శాఖ అధికారులకు ఇటు పోలీసులకు ఫిర్యాదులు చేశారు. అయినా సరే ఫలితం లేకపోయింది. రవాణా ఇతర వాహనాల డ్రైవర్లు రవాణా వాహనాలలో తరలించే అద్దె కన్నా తక్కువ తిను వసూలు చేయడంతో యజమానులు కూడా రవాణా ఇతర వాహనాల్లో సరుకును రవాణా చేసేందుకు ముందుకు వస్తున్నారు. వెంటనే వీటిపై చర్యలు తీసుకోవాలని రవాణా వాహనాల డ్రైవర్లు యజమానులు డిమాండ్ చేస్తున్నారు.

తప్పెవరిది ?

నేను బాగా చదువుకోలేదు ఆటోను నడిపి కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. ఇలా నిబంధనలకు విరుద్ధంగా వారు సరుకును రవాణా చేయడం ద్వారా కుటుంబ పోషణ నాకు భారమైంది. నేను వేరొక ఉద్యోగం చేసేందుకు నాకు చదువు లేదు ఇది లేకుండా వేరే వేరేవి నాకు చేతకాకపోవడం వల్ల ఏం చేయాలో పాలుపోని పరిస్థితిలో నేను నాకుటుంబం ఉన్నాము. వెంటనే వీరిపై చర్యలు తీసుకుని మమ్మల్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

వెంకట సత్యనారాయణ (డ్రైవర్)

నేను ఏలూరు నగరంలో రెండు సంవత్సరాలుగా రవాణా వాహనాన్ని నడుపుతున్నాను కానీ ప్రయాణికుల్ని తరలించే వాహనాల్లో సరుకుల్ని తీసుకువెళ్లడం ద్వారా మాకు తీవ్ర నష్టం జరుగుతోంది. వీటిపై చర్యలు తీసుకోవాల్సిన రవాణా అధికారులు మాత్రం ఏ చర్యలు తీసుకోవడం లేదు ఫిర్యాదుచేసినప్పుడు మాత్రం వచ్చి కేసులు రాస్తున్నారు. వీరు తక్కువ రేట్లకు సరుకును రవాణా చేస్తుండటంతో మేము ఆటోల ఫైనాన్స్ కట్టలేని పరిస్థితులకు వెళ్ళిపోతు న్నాము. వెంటనే వీటిపై చర్యలు తీసుకోవాలని నేను నాతోటి డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారు.

జి రమేష్, (డ్రైవర్)

ఆదాయం తక్కువ..! ఖర్చు ఎక్కువ..!

అభివృద్ధి మాత్రం జోడుగుర్రాల్లా పరుగెడుతోంది

రాష్ట్ర కార్మిక శాఖామంత్రి పితాని సత్యనారాయణ





పోడూరు,మనం న్యూస్ జనవరి6: రాష్ట్రానికి ఆదాయం కంటే ఖర్చు ఎక్కువని అయినా రాష్ట్రా భివృద్ధి సంక్షేమాలు జోడుగుర్రాల్లా మన ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తు న్నారని రాష్ట్ర కార్మిక ఉపాధికల్పన ప్యాక్టరీల శాకామాత్యులు పితాని సత్యన్నారాయణ అన్నారు శనివారం పోడూరు మండలంలోని పి.పోలవరం కవిటం జగన్నాధపురం పోడూరు గ్రామాలలో 5వ విడత జన్మభూమి మావూరు కార్యక్రమం జరిగింది ఈకార్యక్రమాలకు మంత్రి ముఖ్య అతిధిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు ఆయన మాట్లాడుతూ కేవలం అర్హత అనేది ఒక్కటుంటే చాలునని ప్రభుత్వ పథకాలు ఇంటికే చేరతాయన్నారు ఇంకా అర్హులుంటే వెంటనే ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు అర్హత లేకుంటే సంక్షేమ పథకాలను అందించలేమని తెగేసి చెప్పారు గతజన్మభూమిలో వచ్చిన ధరఖాస్తులన అన్నింటినీ పరిష్కరించామన్నారు రాష్ట్రంలో సంక్షేమపథకాల అమలుకు 65వేల కోట్లు ఖర్చుచేస్తున్నట్టు వెల్లడించారు నిధుల కొరత ఉన్నా సంక్షేమం అభివృద్ధికి ఎలాంటి కొరత లేకుండా చూస్తున్నామన్నారు జ్రల సమస్యలు అవసరాలు ఉంటే వాటిపరిష్కారానికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదన్నారు ప్రజలవద్దకు అధికారులు ప్రజాప్రతినిధులు వెళ్ళి సమస్యలను పరిష్కరించడమే జన్మభూమి మావూరు ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు రాష్ట్రంలో ప్రతినిరుపేద కుటుంబానికి దశలవారీగా శాశ్వత గృహలను నిర్మించి ఇస్తామని స్పష్టం చేశారు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు ప్రతిగ్రామంలో ఆధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేస్తామన్నారు చంద్రన్న భీమా నిరుపేదలకు వరంలాంటిదన్నారు ప్రతి ఒక్కరూ చంద్రన్న భీమా కలిగిఉండాలన్నారు ప్రమాధవశాత్తూ మరణించినా ప్రమాదంలో అంగవైకల్యం పొందినా రూ.5లక్షలు సహాయంగా అందించే వీలు చంద్రన్న భీమా ద్వారా కలుగుతుందన్నారు సహజమరణానికి రూ.2 లక్షలు సహాయంగా అందిస్తున్నట్లు మంత్రి పితాని వివరించారు చంద్రన్న భీమాలో చేరడం ద్వారా వారిపిల్లకు స్కాలర్‌షిప్‌లు అందించి వారి ని ఉన్నత ,దువులకు ప్రోత్సాహం అందిస్తున్నా మన్నారు ఈసందర్భంగా చంద్రన్న భీమా స్కాలర్‌షిప్‌లు చంద్రన్న కానుకలు చంద్రన్న భీమా క్లైయిమ్‌లురేషన్ కార్డులు చంద్రన్నభీమా బాండ్లు సామూహిక సీమంతాలు తదితర పథకాలను లబ్ధిదారులకు మంత్రి పితాని సత్యన్నారాయణ అందించారు ఏఎమ్‌సి చైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు సానబోయిన గోపాలకృష్ణ నియోజ కవర్గ ప్రత్యేక అధికారి బి.గంగయ్య జెడ్‌పిటిసి బొక్కానాగేశ్వరరావు తహశీల్దార్ కె.శ్రీరమణి ఎంపిడిఒ ఎం.కాత్యాయినీ ప్రసన్న మండల ప్రత్యేకాధికారి వి.బ్రహ్మానందరెడ్డి సర్పంచులు వి.బసవమ్మ అంబళ్ళ అప్పాయమ్మభాస్కరరావు మండలపార్టీ అధ్యక్షులు గొట్టుముక్కల సూర్య నారాయణరాజు పలువురు వివిధశాఖలకు చెందిన అధికారులు పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

అనుమానాలుంటే నివృత్తి చేస్తాం

లాలాచెరువు మసీదులో హత్య ఘటనపై అర్బన్ ఎస్పీ స్పష్టీకరణ



రాజమహేంద్రవరం మనం న్యూస్: లాలాచెరువు బత్తిన నగర్ మసీదులో గత నెల 29న జరిగిన మౌజాన్ మహ్మద్ ఫరూక్ హత్య కేసులో ఆధారాలు పక్కాగా ఉండడం వల్లనే నిందితుడు ఆర్మూగం మణి అలియాస్ మణిని అరెస్టు చేసి రిమాండ్ కి పంపినట్లు అర్బన్ ఎస్పీ రాజకుమారి స్పష్టం చేసారు. ప్రశాంతతకు మారుపేరుగా భాసిల్లుతున్న రాజమండ్రిలో జరిగిన ఈ హత్య ఘటన నేపథ్యంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకున్నామని ఆమె తెలిపారు. వేలిముద్రల ఆధారంగా, శాస్త్రీయ ఆధారాలను కూడా పరిశీలించి మణిని నిందితునిగా గుర్తించి, అరెస్టు చేసినట్లు ఆమె తెలిపారు. రాజమండ్రి ఆర్ అండ్ బి అతిథి గ హంలో అడిషనల్ ఎస్పీ రజనీకాంత్ రెడ్డి,ఈస్ట్ జోన్ డిఎస్పీ నాగరాజు లతో కల్సి శనివారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల ఆమె మాట్లాడుతూ ఈ ఘటనలో కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అందుకే శాంతి కమిటీకి అన్ని విషయాలు వివరించామని తెలిపారు. అతడు దొంగతనం చేయడానికి వెళ్లి, 600రూపాయలకోసం ఒక వ్యక్తిని చెంపేయడం,మరోవ్యక్తిని బండరాయి వేయి చంపడం , కక్షతో ఓ వ్యక్తి ఇల్లుని కాల్చడం చేసాడని అందుచేత నిందితుడి బ్యాక్ గ్రౌండ్ ని చూస్తే, అదే రీతిలో ఇక్కడ కూడా వ్యవహరించాడని ఆమె వివరించారు. అయినా రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఇంకా ఆందోళనలు జరుగుతున్నాయని అందుకే ఈ ఘటనపై ఎవరికయినా ఎటువంటి అనుమానాలున్నాయి సరే తనను గాని, అడిషనల్ ఎస్పీని గాని, ఈస్ట్ జోన్ డీఎస్పీని గాని,ఇన్ వెస్ట్ గేషన్ ఆఫీసర్ అయిన బొమ్మూరు సి ఐని గానీ నేరుగా సంప్రదించి గానీ, ఫోన్ చేసి గానీ నివ త్తి చేసుకోవచ్చని అర్బన్ ఎస్పీ సూచించారు. హత్య జరిగిన రోజు నేషనల్ హైవేని దిగ్బంధిన ఘటనపై కేసులు పెడతారా అనే ప్రశ్నకు ఆమె స్పందిస్తూ సెక్షన్ 30అమల్లో ఉందని,అలాగే సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం ఎవరైనా ర్యాలీలు,ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే, ముందస్తు అనుమతి తప్పనిసరని ఆమె పేర్కొన్నారు. అనుమతి లేకుండా చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు జన్మభూమి

● ఎమ్మెల్యే వర్మ





గొల్లప్రోలు, మనం న్యూస్ : మండలం పరిధి చెందుర్తి గ్రామంలో శనివారం స్థానిక టిడిపి నాయకులు గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే వర్మ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బవిరిశెట్టి సత్య అనంతలక్ష్మి సంబంధిత పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్మ చేతుల మీదుగా రేషన్‌కార్డులు, ఫించన్లు అందచేసారు. తదుపరి పేదలను ఉద్దేశించి ఎమ్మెల్యే వర్మ సభలో ప్రసంగించారు. చంద్రబాబు ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అన్నారు. ఎమ్మెల్యే వర్మ మాట్లాడతూ పేదలకు టిడిపి ప్రభుత్వం ఎన్నో సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రజలు ఎమ్మెల్యే వర్మ పట్ల ప్రజలు కార్యక్రమంలో సానుకూలంగా ఎమ్మెల్యే వర్మపై ప్రశంసలు కురిపించారు. దీనిపై సమావేశం సందడిగా ఏర్పడింది. ఈ సమావేశంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సామాజిక సేవలో ధనకుమార్ ఆదర్శం

● పెనుమర్తి రామ్‌కుమార్



జంగారెడ్డిగూడెం, మనంన్యూస్ : సమాజానికి ఇతోధికంగా చేసే సేవ ద్వారా అవసరమైన సమయంలో అందే సహాకారం సమాజ ఉన్నతికి సోపానం వంటిదని ఆ క్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ధనకుమార్ సేవలు ఆదర్శమని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పెననుమర్తి రామ్‌కుమార్ అన్నారు.జంగారెడ్డిగూడెం మార్కెట్ యార్డ్‌లో వెంకటేశ్వర లెమన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైతు నాయకుడు పెనుమర్తి సురేష్‌బాబు నిర్వహణలో ధనకుమార్ అభినందన కార్యక్రమం జరిగింది.ఆధ్యాత్మిక మరియు సామాజిక సేవల ద్వారా నైతిక మరియు మానవీయ విలువల పెంపుకు ధనకుమార్ అందిస్తున్న కృషికి గుర్తింపుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పెనుమర్తి సురేష్ బాబు తెలిపారు.సత్కారానికి కృతజ్ఞతలు తెలుపుతూ ధనకుమార్ మన చుట్టూ ఉన్న సమాజాన్ని మంచి మార్గం వైపు నడపడంలో అందించే ఏ చిన్న సేవైనా దేశానికి చేసే సేవతో సమానమని ఆ దిశగా తన ప్రస్థానం సాగుతూనే ఉంటుందని నిమ్మ రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నిమ్మ రైతు సంఘం అధ్యక్షుడు టిఎస్ఎన్ మురళి, ఉప అధ్యక్షుడు పి.సత్యన్నారాయణ, కార్యదర్శి వి.వెంకటేశ్వరరావు, ముఖ్య సలహాదారు జి.వెంకట మురళీకృష్ణ మియు రైతులు దుశ్శాలువాతో ధకుమార్‌ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు చల్లారి మాణిక్యాలరావు, జవ్వాజి ఉమా వెంకటేష్, చామర్తి శ్రీరాములు,జివి. ప్రసాద్, అచ్యుత శ్రీనివాసరావు, అయితా జ్యోత్స్నాదేవి, హరనాద్, నేలపోలు ప్రభాకరరావు,తదితరులు పాల్గొని రోటరీ నుండి సత్కారం అందించారు.

5కె రన్‌లో అందరూ భాగస్వాములు కావాలి

● ఎంపీడీవో విప్పర్తి అన్నాపాలీన

జీలుగుమిల్లి, మనం న్యూస్ :జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం జరిగే 5కె రన్‌లో అధికారులు, నాయకులు, ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎమ్‌పిడివో అన్నాపాలీన కోరారు.శనివారం అంకన్నగూడెం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె శనివారం ఉదయం 6గంటల 30 నిమిషాలకు జీలుగుమిల్లి జగదాంబ సెంటర్ నుండి 5కె రన్ ప్రారంభమై బర్రింకలపాడు జంక్షన్ వరకు కోనసాగుతుందని తెలిపారు.అలాగే పంచాయితీ పరిధిలో 25 రేషన్‌కార్డులు, 9పెన్షన్‌లు, 71 చంద్రన్న భీమా స్కాలర్‌షిప్ లు పంపిణీ చేశారు. వీటితో పాటు ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి బేతి మణికుమారి, ఎమ్ఈవో శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి కె.పార్వతి, ఎపియమ్ నర్సింహరావు, ఎపివో శ్రీనివాసరావు, డా॥ప్రియదర్శిని, సర్పంచ్ మల్లం నాగలక్ష్మి, ఆర్ఐ లావణ్య, విఆర్వో నాగేశ్వరరావు, సోయం ప్రకాష్, మల్లం వసంత్ మరియు అన్ని శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



రేషన్‌కార్డులు అందచేసుతన్న వైస్ ఎంపీపీ



శ్రీమంతం నిర్వహిస్తున్న ఎంపీడీవో

కోడిపందాలు ఆడితే కఠినచర్యలు

● గొల్లప్రోలు ఎస్ఐ శివకృష్ణ



గొల్లప్రోలు, మనం న్యూస్: గొల్లప్రోలు మండలంలో వివిధ గ్రామాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలం పరిస రాలలో ఎవరైనా ప్రభుత్వ నిబంద నలకు విరుద్ధంగా ప్రజా వ్యతిరేక విధానాలతో చట్ట విరుద్ధంగా జూదమాటలు, కోడిపందాలాంటి అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తే ఎంతటి వారిపైనైనా కఠినచర్యలు తీసుకుంటామని గొల్లప్రోలు ఎస్ఐ శివకృష్ణ అన్నారు. దీనిపై మండలంలో ప్రజలు ఎక్కడైనా కోడిపందాలు పేకాట, గుండాట జరిగితే వెంటనే గొల్లప్రోలు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ ప్రజలకు పత్రిక సమావేశంలో తెలిపారు.

కాంగ్రెస్ మహా పాదయాత్రను విజయవంతం చేయండి

● మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణ



దేవరపల్లి, మనం న్యూస్: పోలవరం కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పాదయాత్రలో నాయకులు, కార్యకర్తలంతా అధికంగా పాల్గొని విజయవంతం చేయాలని దేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు వెలగా రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ నెల 7వ తారీఖున తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలో ప్రారంభమయ్యే ఈ పాదయాత్రకు రాష్ట్ర అద్యక్షులు రఘువీరారెడ్డితోపాటు పార్టీ ప్రజాప్రతినిదులు, జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొంటారని 10వ తారీఖున పోలవరంలో సామూహిక సత్యాగ్రహం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సకాలంలో పోలవరం నిర్మించడంతోపాటు, నిర్వాసితులకు న్యాయం చేయాలని, ప్రాజెక్టు పనుల్లో అవకతవకలు లేకుండా చూడాలనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కాకర్ల హరిబాబు, పాపోలు గంగారావు, ఎస్‌సి సెల్ జిల్లా కార్యదర్శి చాపల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు పచ్చా రాంగోపాల్, పాకా చినబాబు, గుత్తికొండ సూరిబాబు, ఆకుల నాని, పి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి అర్హులందరికీ పింఛన్లు

● ఉండవల్లి సోమసుందరం

జీలుగుమిల్లి, మనం న్యూస్ :వచ్చే ఉగాది నాటికి ధరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ వృద్ధాప్య, వితంతు, వికలాంగ ఫించన్లు అన్ని అందచేస్తామని మండల టిడిపి అధ్యక్షులు ఉండవల్లి సోమసుందరం తెలిపారు.శనివారం 5వ విడత జన్మభూమిమాఊరు కార్యక్రమం పి.అంకంపాలెం గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ పి.అంకంపాలెం గ్రామానికి 16 ఫించన్లు, 59 రేషన్‌కార్డులు, 71 చంద్రన్నభీమా స్కాలర్‌షిప్‌లు మంజూరు అయ్యాయని, అలాగే ఎవరైనా రానివారు ఉంటే కొత్తగా ధరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అందజేయడానికి అధికార టిడిపి ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి జన్మభూమి ప్రత్యేక అధికారి కె.సాజానాయక్, తహశీల్దార్ ఎమ్.రాజశేఖరరావు, ఇవోపిఆర్‌డివో కొండలరావు, వైస్ ఎమ్‌పిపి గూడపాటి అరుణ్‌కుమార్, సర్పంచ్ కోర్స వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు గన్నమని బాలరాజు,పాలగాని రామకృష్ణ, విఆర్వో, సెక్రటరీ, రాజేశ్వరి మరియు వర్మ తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ

జంగారెడ్డిగూడెం, మనం న్యూస్ :పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆంధ్రప్రదేశ్, స్వార్డ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో రాడ్ బెండింగ్, పంబ్లింగ్ కోర్సుల యందు నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి అందిస్తున్నారు.ఈ శిక్షణా మరియు ఉపాధి కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా బంగారు శివలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.శిక్షణ కేంద్రం ఇన్‌చార్జ్ సుబ్బరాయుడు మాట్లాడుతూ 3నెలల ఉచిత శిక్షణ మరియు ఉపాధి కొరకు పంగిడిగూడెం రోడ్డులో గల ఈ శిక్షణ కేంద్రాన్ని సంప్రందించాలని కోరారు.

గోరింటలో ఉచిత వైద్య శిబిరం




గండేపల్లి మండలం మనం న్యూస్ : సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్ నందు గల ఆదిత్య ఫార్మసీ కళాశాల లకు చెందిన త తీయ సంవత్సరం విద్యార్థులు పెద్దాపురం మండలం గోరింట గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతంగా జరిగినట్లు ఫార్మసీ కళాశాలల డైరెక్టర్ డా. కె.రవిశంకర్ తెలియజేసారు. గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆయన తెలిపారు. గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులు ఇంటింటికి వెళ్లి అవగాహన కలిగించి, అపరిశుభ్రత గల పరిసరాల వల్ల దోమలు చేరి అనేక వ్యాధులకు గురికావలసి ఉంటుందని, కావున పరిసరాల పరిశుభ్రత పై శ్రద్ధ వహించాలని సూచించారు. పశువులను నివాస స్థలాలకు దూరంగా ఉంచాలని, వాటివల్ల ఈగలు,దోమలు చేరి నీరు, ఆహార పదార్థాలు కలుషితం అవతాయని చెప్పారు. రక్తపోటు పరిక్షలు నిర్వహించి తగు సూచనలు, సలహాలను అందించారు, పిల్లలకు వ్యాక్సిన్, పెద్దలకు ఐరెన్ టాబ్లెట్స్ అందించారు. గర్భిణీ స్త్రీలు, చంటిపిల్లలకు పాలు ఇచ్చే తల్లులు మంచి పోషక విలువలుగల ఆహారం తీసుకోవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులు తమకు మంచి సంత ప్తికరంగా విద్యాపరమైన అనుభవం కలిగిందని ఆనందం వ్యక్తం చేసారు. ఉపాధ్యాయసిబ్బంది ఎస్.నాగేశ్వరరావు 50 మంది విద్యార్థులు ఈ శిబిరంలో 230 మందికి వైద్య సేవలు అందించారు.

ప్రజాసమస్యలు పరిష్కరించడానికే జన్మభూమి

తాళ్ళపూడి మనం న్యూస్ : తాళ్ళపూడి మండలం తిరుగుడుమెట్ట గ్రామంలో జరిగిన 5 వ విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ గౌసియా బేగం మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిస్కారానికి జన్మభూమి చక్కని వేదిక అని తెలిపారు.శనివారం ఉదయం నిర్వహించిన సభలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజాసమస్యల పై చర్చించారు. ప్రజల వద్దనుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ సౌకర్యం మరియు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మండల అభివ ద్ధి అధికారి జి.జ్యోతిర్మయి, ఈ. ఓ.పి.ఆర్.డి. వీర వెంకన్న, ఎంపీపీ కాశాని అనంత లక్ష్మీ ఇతర ప్రజాప్రతి నిధులు హాజరైనారు. స్థానిక యా.పి.స్కూల్ విద్యార్థులు జై అమరావతి, పోలవరం-ఆంధ్రా వరం అనే రంగవల్లులు పలువురిని ఆకర్షించాయి. పాఠశాల విద్యార్థులను స్పెషల్ ఆఫీసర్ గౌసియా బేగం,ఎంపీపీ ప్రత్యేకంగా అభినందించారు



జన్మభూమి సభ వేదిక



విద్యార్థులు వేసిన రంగవల్లులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మనం ఏలూరు సిటీ : 1969 బ్యాచ్ పదవతరగతి పూర్వ విద్యార్థులు అంతా కలిసి నగరంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఏలూరు నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల బ్యాచ్ విద్యార్థులంతా రామకృష్ణ పురంసాహితీ మండలి కళ్యాణ మండపంలో 50 మంది ఒకే చోట కలిశారు. ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వీరంతా కలిసి తాము చదువుకునే రోజుల్లో కలిసి ఉన్న సమయాలను నెమరేసుకున్నారు. వారి కుటుంబసభ్యుల వివరాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. వారి పిల్లలు ప్రస్తుతం ఏ స్థాయిలో ఉన్నారో వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 1969 బ్యాచ్ విద్యార్థులంతా ఒకేచోట కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం వీరిలో చాలామంది విశ్రాంత ఉద్యోగులు ఉండి చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమర వేసుకునేందుకు ఇక్కడకు రావడం వారికి అభినందనీయం విషయమన్నారు. ఇప్పటికే వీరంతా యువకుల ఆరోగ్యంగా ఉండటం దేవుడు వారికిచ్చి బహుమతిగా అభివర్ణించారు. వారి కుటుంబాలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కార్యక్రమ నిర్వాహ కులు పుల్ల భర్తల పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులందరినీ సమీకరిచేందుకు ఎంతో కృషి చేయాల్సి వచ్చిందన్నారు తాము చదువుకునే రోజుల్లో విద్యార్థిని విద్యార్థులు కలిసి చదివే వారం అని తెలిపారు. తమ క్లాస్మేట్స్ విద్యార్థులు కూడా ఈ కార్యక్రమానికి హాజరు కావడం ఎంత సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం వీరంతా ఏలూరు హైదరాబాదు, విజయవాడ, అనకాపల్లి, చెన్నై, ఖమ్మం, ప్రాంతాలనుండి వచ్చారన్నారు. తాము చదివే రోజుల్లో అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు రామమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి తామంతా నివాళులర్పించను న్నారు. ఏ వ్యక్తి అయినా సరే ఉన్నత స్థాయికి చేరాలంటే విద్య ముఖ్యమని ఆయన అన్నారు. తమ బ్యాచ్లో అనేకమంది ఆయా ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులుగా పనిచేసే ప్రస్తుతం విశ్రాంత ఉద్యోగులుగా ఉన్నారన్నారు. వారంతా తమ కుటుంబసభ్యులతో అలాగ రెక్కలతో జీవించాలని ఆయన కోరారు. విద్యార్థులను సమీకరించేందుకు తన సహాయ సహకారాలు అందించిన వెంకటేశ్వరరావు, బేబీ సరోజిని, సత్యప్రసాద్, జనర్ధాన్‌లకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. 1969 బ్యాచ్ విద్యార్థులందరూ సెల్ఫోన్లలో సెల్ఫిలను బంధించారు.

కొందరు విద్యార్థులైతే చదువుకునే రోజుల్లో తాము చేసిన యాక్టివిటీస్ గుర్తుచేసి తమను గుర్తుపట్టారా అని అడగడం మిగిలిన విద్యార్థులంతా గుర్తుపట్టేమని గట్టిగా అరవడం ఎంతో ఆకర్షణీయంగా మారింది. ప్రస్తుతం అక్కడ చేరిన విద్యార్థుల వయసులో 65 సంవత్సరాల పైబడి ఉండటం విశేషం విద్యార్థి మాట్లాడుతూ తాను ఆరోగ్యంగా ఉండడానికి అనునిత్యం వ్యాయామం చేయడమేనని తెలిపారు. మిగిలిన వారంతా కూడా తనలా వ్యాయామం చేస్తే వ్యాధులు దరిచేరవని ఆయన వారికి సూచించారు. చివరగా వారంతా కరచాలనం చేసుకొని కన్నీటితో ఒకరికొకరు వీడ్కోలు పలికారు.

నారాయణ విద్యాసంస్థలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

మనం ఏలూరు సిటీ : విద్యావిధానాలకు అనుగుణంగా ఇంటర్ విద్య తర్వాత ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్నీ పరీక్షలూ ఆన్‌లైన్‌లో నిర్వహించడాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థినీ విద్యార్థులకోసం ఏలూరు నారాయణ జూనియర్ కళాశాలలో నూతనంగా మోడరన్ కంప్యూటరు ల్యాబ్‌ను ప్రారంబించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పశ్చిమ గోదావరి జిల్లా నారాయణ విద్యాసంస్థల డిజియం యంవియస్. బ్రహ్మాజీ మాట్లాడుతూ 60 యన్ స్టేట్ మోనిటర్స్ పరికరాలతో కూడిన కంప్యూటరు ల్యాబ్ పశ్చిమ గోదావరి ఏకళాశాలలో లేదని చెప్పారు. ఇక్కడ ఐఐటి మెయిన్స్, యంసెట్, నీట్ అన్నీ ఆన్‌లైన్ పరీక్షలకు మాక్ టెస్ట్‌లు నిర్వహించబడతాయని ఆయన చెప్పారు. నారాయణ విద్యార్థులు మాత్రమే కాకుండా ఇతర కళాశాలల్లోని విద్యార్థులు కూడా ఇక్కడవచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చునని అన్నీ మాక్ టెస్ట్‌లు వ్రాయవచ్చునని చెప్పారు. ఇలాంటి కంప్యూటరు ల్యాబ్ నారాయణ జూనియర్ కళాశాలలో ఉండడం ఒక మంచి అదృష్టమని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేసారు. ఇతర వివరాల కొరకు నారాయణ కళాశాల ప్రిన్సిపల్ సెల్ నెంబర్లు 8179880675, 8179880676, 9912340207, 9912346355 లలో సంప్రదించవచ్చునని ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసం స్థల కళాశాల ప్రిన్సిపల్ జి. అమరేంద్రరెడ్డి, ఫిజిక్స్ సీనియర్ లెక్చరర్ ఆకుల ఆనందరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఈనెల 7న 5 కె రన్

మనం ఏలూరు సిటీ : జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా ఈనెల 7వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు ఉంగుటూరు మండలం నారాయణపురం గ్రామంలో మహాత్మా గాంధీ జూనియర్ కాలేజీ నుండి 5 కెన్ రన్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు డా. కాటంనేని భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. 5కె రన్ అనంతరం మహాత్మాగాంధీ జూనియర్ కళాశాలలో నిర్వహించే సమావేశ కార్యక్రమానికి ఉంగుటూరు శాసన సభ్యులు గన్ని వీరాంజనేయులు అధ్యక్షత వహిస్తారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొననున్న దృష్ట్యా పలువురు విద్యార్థినీ, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని 5 కె రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

ఆత్మగౌరవాన్ని కాపాడుతాం

ఏలూరు శాసన సభ్యులు బడేటి బుజ్జి

మనం ఏలూరు సిటీ : మహిళల ఆత్మగౌరవం కాపాడడానికి తెలుగుదేశం ప్రభుత్వంచిత్తశుద్ధిగా పనిచేస్తున్నదని ఏలూరు శాసనసభ్యులు బడేటి బుజ్జి చెప్పారు. స్థానిక 4వ డివిజన్‌లో జన్మభూమి గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆరుబయట మలవిసర్జన చేస్తూ ఇన్నాళ్లూ బాధలు పడ్డ మహిళలకు ఇంటింటా మరుగుదొడ్డి మంజూరు చేసి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడామని ఆయన చెప్పారు. కోడేలు, బావిశెట్టివారిపేట, పాండురంగాథియేటర్ రోడ్, తదితర ప్రాంతాలలో పెద్ద ఎత్తున బహిరంగ మలవిసర్జన జరిగేదని ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ఇంటింటా మరుగుదొడ్లు నిర్మించడంతో నేడు మహిళలు బహిరంగ మలవిసర్జనకు స్వస్థి చెప్పారని ఇది శుభపరిణామమని ఏలూరు శాసనసభ్యులు బడేటి బుజ్జి చెప్పారు. బహిరంగ మలవిసర్జన వలన అంటువ్యాధులు ప్రబలడమే కాకుండా ఆప్రాంతమంతా అపరిశుభ్రవాతావరణం నెలకొని ఉంటుందని హేలాపురి ప్రజలు ఇంకా ఎక్కడైనా మరుగుదొడ్డి లేకుండా ఇబ్బంది పడుతుంటే తన



జన్మభూమి సభలో చంద్రన్న భీమా బాండ్లను అందజేస్తున్న శాసనసభ్యులు డేటి బుజ్జి

దృష్టికి తీసుకువస్తే తక్షణమే 15వేల రూపాయలు మంజూరు చేస్తానని చెప్పారు. ఏలూరు నగరంలో 1314 మరుగుదొడ్లు కావాలని ధరఖాస్తు చేసుకున్న వారందరికీ మరుగుదొడ్లు మంజూరు చేసామని ఇప్పటికే 1230 మరుగుదొడ్లు నిర్మించుకుని వినియోగించుకుంటున్నారని మరో 84 మరుగుదొడ్లు త్వరలో పూర్తికానున్నాయని ఆయన చెప్పారు. ఏలూరు నగరంలో ఏఒక్క మహిళ కూడా బహిరంగ మలవిసర్జన చేయకూడదనేదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, నిర్మించుకున్న మరుగుదొడ్లను సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఏలూరు నగరంలో గత మూడేళ్ల కాలంలో 300 కోట్ల రూపాయల వ్యయంతో ప్రజలకు మౌలిక వసతులు కల్పించామని బడేటి బుజ్జి చెప్పారు. నగరంలో ఇంకా అనేక ప్రాంతాలలో రోడ్లు, డ్రైయిన్లు నిర్మించాల్సి ఉందని త్వరలోనే నిధులు తీసుకువచ్చి అన్నిప్రాంతాలలో పటిష్టవంతమైన రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తామని శాసనసభ్యులు బడేటి బుజ్జి చెప్పారు. మేయరు షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలను చైతన్యపరిచి పరిసాల పరిశుభ్రతపై పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఇంటింటా మరుగుదొడ్డి ఏర్పాటు చేసినట్లే ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని కూడా మరింత పటిష్టవంతంగా అమలు చేసి చెత్తరహితనగరంగా ఏలూరును తీర్చిదిద్ది ఆహ్లాదకరంగా మారుస్తామని మేయరు చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు రాము సూర్యారావు, 4వ డివిజన్ కార్పోరేటర్ జాలా సుమతి, డిప్యూటి మేయరు నాయుడు పోతురాజు, కమిషనరు మోహనరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పూజారి నిరంజన్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న భీమా పరిహారబాండ్లను బడేటి బుజ్జి అందజేసారు.

పల్లెల అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే శివరామరాజు

ఉండి, మనం న్యూస్ : తెలుగుదేశం ప్రభుత్వం పల్లెలు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. మండల పరిధిలో వెలువర్రు, చిలుకూరు గ్రామాలల్లో శనివారం జన్మభూమి – మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతి కార్యాలయాలు వద్ద గ్రామసభలు నిర్వహించారు. సభలలో ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలను అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నవించారు. గ్రామాలల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, కలుషిత నీరు వస్తుందని, పెంచన్లు, ఇళ్ళ స్థలాల సమస్య ఉందని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం



చేసారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నపాలు సమర్పించిన పట్టించుకోవటం లేదని వెలువర్రు గ్రామానికి చెందిన సువ్వారి రామారావు, ఎన్ని సన్యాసిరావు, సువ్వారి ధర్మారావు లు ఆవేదన వ్యక్తం చేసారు. సమస్యలు విన్నవించుకున్న వారిపై తహసిల్దార్ వై దుర్గ కిషోర్, ఎదురుదాడికి దిగటమే కాకుండా పోలీసులకు పిలిపించి బైండ్ వార్ కేసులు పెడ తామని బెదిరించుట కోసమెరుపు. దుర్గకిషోర్ బెదిరింపులకు దిక్కు తోచని స్థితిలో ధర్మారావు, సన్యాసిరావులు ఆందోళన చెందారు. జన్మభూమి – మా ఊరు కార్యక్రమం ప్రజల సమస్యలను తీర్చడానికా లేక ప్రజలను భయభ్రాంతులకు బెదిరింపులకు గురిచేయటానికా అని అక్కడ ప్రజలు చర్చించుకున్నారు. అనంతరం అక్కడికి చెరుకున్న ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీర్చటానికే జన్మభూమి–మా ఊరు కార్యక్రమం ఉద్దేశమని వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలను తనకు విన్నవించుకోవాలని కోరారు. అనంతరం సంక్రాంతి కానుకలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్, వైస్ ఛైర్మన్ సాంబశివరాజు, నాగరాజు, జుత్తిగ శ్రీనివాస్, సత్య తులసి, దలియా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంచార్జ్ ఎంఈఓగా గౌరీశంకర్ బాధ్యతలు స్వీకరణ



తాళ్ళపూడి మనం న్యూస్ : తాళ్ళపూడి మండల విద్యాశాఖ అధికారిగా గౌరీశం కర్ నియమి తులై నారు. వీరు ప్రస్తుతంమండలం లోని అన్నదే వరపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా పనిచేస్తున్నారు.జిల్లా విద్యాశాఖ వారి ఉత్తర్వులను అనుసరించి తాళ్ళపూడి ఇంచార్జ్ ఎం.ఈ. ఓ.గా నేడు భాద్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు ఈ స్థానంలో కొవ్వూరు ఎం.ఈ. ఓ.జొన్నకూటి కెంపురత్నం ఇంచార్జ్ గా పనిచేశారు.మండల అభివ ద్ధి అధికారి జి.జ్యోతిర్మయి నూతనంగా ఎం.ఈ. ఓ.గా నియమితులైన గౌరీశంకర్ ను విధులలోనికి తీసుకున్నారు.ఈ సంధరేంగా పలువురు ఉపాధ్యాయులు,వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కలసి ఎం.ఈ. ఓ ను అభినందించారు.

మా ఊరు గ్రామ సభలలో అధికారులను నిలదీసిన



వి.ఆర్.పురం, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రస్టాత్మకంగా నిర్వహిస్తున్న 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం భాగంగా శనివారం నాడు వి.ఆర్.పురం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల యందు వడ్డిగూడెం గ్రామ పంచాయితిలలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. మండలంలో గ్రామ ప్రజలు రేషన్‌కార్డులు ఫించన్లు , లెట్రిన్ బాత్ రూమ్‌ల మరియు ఉపాధిహామి పనుల బిల్లులు, బ్యాంక్‌లలో మ కావడం లేదని ప్రజలు అధికారులను గందరగోళం చేయుచుండగా తహాశీల్ధార్ జోక్యం చేసుకొని పోలీస్ వారి సహకారంతో సభ యాదావిధిగా కొనసాగింది. అప్పుడురంపచోడవరం యం.ఎల్,ఎ వంతల రాజేశ్వరి సభకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యం,ఆర్.ఒ యం.డి.ఒ, ప్రభుత్వ అధికారులు ప్రజలు ఇచ్చే అర్జీలను ఆన్ లైన్ చేయాలని అధికారులకు చూసించారు. ప్రజలు గమనించి అధికాలతో మంచిగా మాట్లాడి తమ తమ సమస్యలను చెప్పాలి వారు పటించుకోక పోతే అప్పుడు ఆ సమస్యను జాయింట్ కలెక్టర్ దుష్టికి తీసుకు వెళ్ళతాను అన్నారు. మండలంలో ఫించన్లు 196 ఉన్నాయి 33 మంజూరి అయినాయి. మిగతయి కూడా త్వరలోనే మంజూరి అయ్యే విధంగా చూస్తాను అన్నారు అనతరం యం.పి.పి కారం శిరమయ్య మాట్లాడుతూ 11 పంచాయితీలో కనీసం మట్టి రోడ్ వెయ్యాలేని స్థితి ఉన్నది. కాబటిపోలవరం ప్రాజెక్టు కట్టేంతవరకు మౌలిక సదుపాయాలు కల్పించాలి అయాన కోరారుఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నారాయణరావు, తహశీల్ధార్ సత్య ప్రసాద్, యం.పి.డి.ఒ రామలింగేశ్వరావు, విద్యుత్ ఎ.ఇ. త్రిమూర్తులు యం.ఇ.ఒ లక్ష్మి నారాయణ, జీడిగుప్ప వి.ఆర్.ఒ సూరిబాబు, ఎ.పి.యం కిషోర్‌బాబు, జెడ్.పి.టి.సి ముత్యాల కుసుమాంబ సి.డి.పి.ఒ శంశాద్‌బేగం, అధ్యక్షులు జంగాల మల్లికార్జునరావు, గొంది చంద్రయ్య, వాళ్ళ రంగారెడ్డి, కోటేశ్వరరెడ్డి, వాళ్ళ వెంకటేశ్వరరెడ్డి, దుర్గారావు, ముత్యాల రామారావు కార్యకర్తలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నతిరుపతికి పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న భక్తులు

ఆకివీడు, మనం న్యూస్ : కోరిక కోర్కెలుతీరాలని స్వామివారికి మొక్కు కొని వందల సంఖ్య లోభక్తులుచిన్న తిరు పతికి పాద యాత్రకు బయలుదేరారు. ఏలూరుపాడుకు చెందిన శవశక్తి హిందూ పరిషత్ ఆధ్వర్యంలో సుమారు 500 మంది భక్తులు శనివారం పాదయాత్రగా బయలుదేరి వెళ్ళారు. వీరిలో మహిళలు, చిన్నారులు వున్నారు. ప్రతి ఏటా కోరిన కోర్కేలు తీరాలని పాదయాత్ర చేస్తామని సభ్యులు తెలిపారు.

నేడు 5కె రన్

మనం ఏలూరు సిటీ : నేడు నగరంలో 5 కె రన్ 5వ విడత ''జన్మభూమి మాఊరు'' కార్యక్రమములో భాగముగా ''5కె రన్'' నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ 5కె రన్ ఆదివారము ఉదయము 6.30 ని.లకు నగరపాలక సంస్థ కార్యాలయము వద్ద ప్రారంభమై నగరంలోని హాయ్ హోటల్, పంపుల చెరువు, గొల్లయగూడెం బ్రిడ్జి, మినీ బైపాస్ మీదుగా జ్యూట్ మిల్, వసంతమహల్ హోటల్, కర్రలవంతెన మీదుగా తిరిగి నగరపాలక సంస్థ కార్యాలయము వద్దకు చేరుకుని ముగుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ప్రజలు ఉద్యోగులు నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఏ.ఎం.సి. వైస్ ఛైర్మన్‌గా నక్కా చిట్టిబాబు ఎంపిక



తాళ్ళపూడి మనం న్యూస్ : గోపాలపురం మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ గా తాళ్ళపూడి కి చెందిన ప్రము ఖ స్వర? వ్యాపారి,బి.సి.నాయకులు నక్కా చిట్టిబాబు ఎంపికైనారు. తెలుగు దేశం పార్టీ లో క్రమశిక్షణ కలిగిన సీని యర్ రాజకీయ నాయకునిగా చిట్టిబాబు పేరుపొం దారు. తాళ్ళపూడి మండలానికి చెందిన టీడీపీ నాయకులు రాపాక బాల గంగాధర్ తిలక్,ఇల్లూరి బాబ్జి,కోడి సత్యనారాయణ లు డైరెక్టర్లు గా ఎన్నికైనారు.వైస్ ఛైర్మన్ గా ఎంపికైన చిట్టిబాబు ను మండల టీడీపీ నాయకులు నీలి సూర్యనారాయణ, ఉడతా వీరేంద్ర, లంకంసాని చిన్న(చౌదరీ),నామన పరమేశ్వర రావు,కోటారు వెంకట రావు,నాయుడు హనుమంతరావు తదితరులు ఉన్నారు.

చిన్నపత్రికలు వాస్తవాలకు ప్రతిబింబాలు

తాళ్ళపూడి మనం న్యూస్ : తాళ్ళపూడి లో ముఖ్యమంత్రి ఈ నెల 8 న పర్యటించనున్న సంధరేంగా సభా ప్రాంగణం వద్ద జరుగుచున్న ఏర్పాట్లను పరిశీలించడానికి రాజమహేంద్రవరం ఎంపీ మురళీమోహన్,రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి కే.ఎస్.జవహర్ లు శనివారం తాళ్ళపూడి విచ్చేసారు.ఈ సందరేంగా స్థానికంగా నడపబడుతున్న వార పత్రిక జయధ్వని నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎంపీ మరియు రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి కే.ఎస్.జవహర్ లు ఆవిష్కరించారు. ఈ సందరేంగా ఎంపీ మురళీమోహన్ మాట్లాడుతూ చిన్న పత్రికల ఆవశ్యకత ఎంతైనా సమాజానికి అవసరం అని తెలిపారు.వాస్తవాలు ప్రతిబంబించేలా పత్రికలు పనిచేయాలని అన్నారు.జయధ్వని పత్రిక సంపాదకులు పరస రాధాక ష్ణను ఆయన అభినందించారు. మేనేజర్ శ్రీనివాస్ తో మాట్లాడుతూ పత్రిక వివరాలను ఆడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ చౌదరి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు కోటారు వెంకట రావు, కొవ్వూరు ఏ. ఎం.సి.ఛైర్మన్ వేగి చిన్న, నామన పరమేశ్వర రావు, ఇల్లూరి బాబ్జి, కైగాల శ్రీనివాస్, నక్కా చిట్టిబాబు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తాం

కాకినాడ, మనం బ్యూరో : రాష్ట్రంలో ప్రజా సమస్యలు లేని ఆదర్శనగరంగా తీర్చిదిద్దుతాం. -5వ విడత జన్మభూమి కార్యక్రమంలో సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, రాష్ట్రంలో ప్రజా సమస్యలు లేని ఆదర్శనగరంగా కాకినాడను తీర్చి దిద్దుతామని , జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు తెలిపారు. 5వ విడత జన్మభూమి



మాఊరు కార్యక్రమంలో భాగంగా 5వ డివిజన్ పేర్రాజుపేటలోని కెఎస్ఎం నగరపాలక ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన జన్మభూమి-మాఊరు వార్డు సభలో ఎంఎల్ఏ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందరేంగా ఆయన మాట్లాడుతూ గతంలో జన్మభూమి లోని సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కరించామని ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి



జన్మభూమి-మాఊరు పెద్ద వేదికన్నారు. ప్రతీ ఇంటికి వెళ్ళి వారి సమస్యలు తెలుసుకుని వారికి మేలు చేయాలని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిందిని, దీనిద్వారారేషన్ కార్డు, పింఛన్ , పారిశుధ్యం, త్రాగు నీరు, సమస్యలుంటే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేని వారికి ఇచ్చామని, ఒక మనిషికి 5 కేజీలు చొప్పన బియ్యం ఇస్తున్నామని, కాకినాడ సిటీ నియోజకవర్గంలో 78 వేల రేషన్ కార్డులు వున్నాయని, నెలకు 2కోట్ల,95 లక్షలు, 85 వేల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. డ్వాక్రా మహిళలకు ప్రతీ ఒక్కరికీ 10 వేల రూపాయలు చొప్పన ప్రభుత్వం అందజేస్తుందని, ఇప్పటికే ఆరు వేల రూపాయలు చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. పనులకు వెళ్ళి ప్రమాదం జరిగి ఇంటి యజమాని చనిపోతే ఆ కుటుంబం రోడ్డున పడుతుందని, మన ముఖ్యమంత్రి చంద్రన్న భీమా పథకం ప్రవేశపెట్టి, 15 రూపాయలు లబ్దిదారుడు చెల్లిస్తే, 165 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని, మన నగరంలో లక్షా 3 వేల 500 మంది భీమా చేయించుకున్నారన్నారు. ప్రమాదంలో చనిపోతే ఐదు లక్షలు, సాధారణ మరణానికి రెండు లక్షల రూపాయలు ఆ కుటుంబానికి ప్రమాదభీమాగా చెల్లిస్తుందన్నారు. గర్భిణీ స్త్రీ ప్రసవమయ్యే వరకు అంగన్వాడీ కేంద్రాల పౌష్టికాహారం అందజేస్తుందన్నారు. బిడ్డపుట్టినప్పటి నుండి చదువు, పౌష్టికాహారం అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి ,కాపు, బాహ్మణ, మైనారిటీ కులాల వారికి ప్రభుత్వం లక్ష రూపాయలు రుణం , లక్షరూపాయలు బ్యాంకు సబ్సిడి ఇచ్చి రెండు లక్షల రూపాయలు వ్యాపారం నిమిత్తం సహకారం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్చడానికి నమ్మకం కుదిరేలా అభివ ద్ధి చేశామని, ప్రైవేటు పాఠశాలల నుండి మూడు వేల మంది పిల్లలు ప్రభుత్వ



పాఠశాలలో చేర్పించారన్నారు. ప్రతీ పేదవాడు చదువు మీద భారం లేకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని, విదేశాలలో చదువకోవడానికి 10 లక్షల రూపా యలు సాయం చేస్తుంద న్నారు. ఎన్టిఆర్ వైద్య పధకంలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం వైద్య సేవలు అందిస్తుందని, రెండున్నర లక్షలు, అంతకంటే ఎక్కువ ఖర్చు అయితే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేస్తుందని, 108 రకాల మందులు ఉచితంగా అందజేస్తుందన్నారు. కాకినాడ నగరంలో 220 ఎల్ఇడి లైట్లు వేసామని, 658 కుళాయి ఉన్నాయని, క్రొత్తగా 82 కుళాయి కనెక్షన్లు ఇచ్చామని, తెల్లరేషన్ కార్డు గల వారికి 200 రూపాయలకే కుళాయి కనెక్షన్ ఇస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదవారికి మంచి చేయాలని, ఈ వార్డు సభలో సమస్యలుంటే తెలియజేస్తే , వాటిని వ్రాసుకుని, పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. జనవరి నెల నుండి నిత్యవవసర సరుకులైన పంచాదార అరకేజి 10 రూపాయలకు అందజేస్తుందన్నారు. అందరికీ ఇళ్ళు నిర్మాణంలో భాగంగా ఇళ్ళ స్థలం ఉండి, పట్టా వుంటే ప్రభుత్వం రెండున్నర లక్షల రూపాయలు ఇస్తుందని, 25 వేలు లబ్దిదారుని వాటా, 75 వేలు బ్యాంక్ రుణం అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ సుంకరపావని పాల్గొని మాట్లాడుతూ గత 10 ఏళ్ళుగా లేని అభివ ద్ధి , ఈ మూడు సంవత్సరాలలో చేసిందని, సమస్యలను చాలా వరకు పరిష్కరించడం జరిగిందన్నారు. 200 రూపాయల పింఛను, 1000 రూపాయలకు పెంచారని తద్వారా చాలా మంది సంత ప్తి వ్యక్తం చేస్తున్నారని ఆమె చెప్పారు. నగర పాలక సంస్థ చాలా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని వారిని అభినంది స్తున్నానన్నారు. నగర పాలక సంస్థ కమీషనర్ కె.శివపార్వతి మాట్లాడుతూ కుటుంబ సంక్షేమం సమాజ వికాసం వాటిలో జరిగిన అభివ ద్ధి పనులను వివరించారు. అనంతరం చంద్రన్న భీమా పాలసీ పట్టాలను అతిధులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ నల్లిబిల్లి సుజాత, తహశిల్దార్ బాలసుబ్రహ్మణ్యం, స్పెషన్ ఆఫీసర్ సతీష్ కుమార్, కార్పొరేటర్లు,ఐసిడిఎస్,ట్రాన్స్కో ,హౌసింగ్, పోలీస్, తదితర శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి

కూనవరం, మనం న్యూస్ : కూనవరం లోని స్థానిక పంచాయతీ లోని ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి పాల్గొన్నారు. లబ్దిదారులకు రేషన్‌కార్డులు, ఫించన్‌లు పంపిణీ చేసారు. అనంతరం అంగన్‌వాడి సామూహిక శ్రీమంతాలు, ఎమ్మెల్యే చేతుల మీదుగా జరిగినది. ఎంపిపి కొమరం పెంటయ్య మాటాడుతూ త్రాగునీటి సమస్య కూనవరం, టేకుల బోరులో విపరీతంగా వుంది. ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఇదేకాక ఈ ప్రాంతంలో మౌళిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని



స్కూల్ బిల్డింగ్స్, రోడ్లు లేవని ముంపు నుండి వెళ్ళే వరకుమాకుమౌళిక సదుపాయాలకు సబంధించిన నిధులను ఇవ్వాలని కోరారు. పోలవరం ముంపు మండలం కావున ఆర్అండ్‌బి సర్వే నిర్వహించిప్యాకేజి త్వరగా ఇప్పించాలనిఎమ్మెల వివరణ కోరారు. టేకుల బోరు గ్రామానికి గాను ₹25 లక్షలు, కూరవ రానికి గాను ₹15 లక్షలు నిధులను మంజూరు చేస్తు న్నాం అని తెలియచేసారు. వైఎస్‌రాజశేకర్‌రెడ్డి భూములకి 1.15 వేలు ఇచ్చారని ఇప్పుడు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం ₹10.85 లక్షలు ఇప్పించాలని ఇక్కడి రైతులు కోరారు, కావున ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళి ముంపు మండలాలు సమస్యలంటిని పరిష్కారం చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో యువ కులు, మహిళలు గత 5 సంవత్సరాల నుండి రేషన్ కార్డులకు దరఖాస్తు చేస్తున్నాంకా నీఇప్పటికి రాలేదనిఅధి కారులను నిల దీసారు,. రేషన్ కార్డులు 38 ఆర్‌సి నెం బర్లు వచ్చాయి. రేషన్ కార్డులు 9 వచ్చాయి. పింఛన్లు 23 మంది అర్హులు ఉన్నారని ఎండి ఓసత్యనారాయణ మూ ర్తి తెలి యచేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ముగ్గుల పోటీ ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ భార తి,జడ్‌పిటిసి,ఎంపిపిప్రజాప్రతినిధులుతదితరులుపాల్గొన్నారు.



మార్చి నుంచి పెళ్ళి కానుక

దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామికి తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు
ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చుతాం
ప్రత్తిపాడు గ్రామ సభలో మంత్రి లోకేష్

పత్తిపాడు, మనం న్యూస్ : పేద ప్రజలకు దృష్టిలో ఉంచుకోని వచ్చే మార్చి నెల నుండి పెళ్లి కానుకలను అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శనివారం ప్రత్తిపాడులో గ్రామ సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఎన్నో కష్టాలతో పరిపాలను విజయవాడ ఇరిగేషన్ కార్యాలయంలో భవనాలు సిద్ధం కాకపోవడంతో గుడారాల్లో కార్పేట్లు వేసి ఆరు నెలలు పాటు బస్సులో ఉండి రాష్ట్రాన్ని చంద్రబాబు పాలన అందించారన్నారు. ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చుతామన్నారు. ఆర్థికలోటులో ఉన్నప్పటికీ పింఛన్లు ఐదు రెట్లు పెంచడం కష్టమని అధికారులు వారించినా పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఐదు రెట్లు పెంచారన్నారు. రాష్ట్రంలో రైతులకు రూ.24 వేల కోట్లు రుణపాఫీ చేస్తే అందులో ప్రత్తిపాడు నియోజకవర్గంలో 32 వేల మంది రూ.65 కోట్లు రుణ మాఫీ చేశారన్నారు. ప్రత్తిపాడులో 1440 మందికి రూ.2 కోట్లు రుణమాఫీ చేశామన్నారు. డ్వాక్రా మహిళలకు ఇప్పటికే రూ.6 వేలు వారి ఖాతాల్లోకి జమచేయడం జరిగిందన్నారు.మిగతా రూ.4 వేలు త్వరలో అందిస్తామన్నారు.2014 తరువాత అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రాష్ట్రంలో 24 గంటలు విద్యుత్ అందించామన్నారు. రాష్ట్రంలో 14 వేల కి.మీ సిసి రోడ్లు నిర్మించామని, మన నియోజకవర్గంలో 45 కి.మీ సిసి రోడ్లు, 1628 గ్రామ పంచాయితీ భవనాలను, 4200 అంగన్‌వా కేంద్రాలను నిర్మించడం జరిగిందన్నారు.గ్రామాల్లో వీధిపాలు నవంబర్ నాటి పూర్తి చెయ్యడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.30 లక్షలు ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు. జనవరి నాటికి 3 లక్షల 50 వేలు ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు. 157 గ్రామ పంచాయితీల్లో 2700 కి.మీ. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను రూ.600 కోట్లతో త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. 2019నాటికి చెత్త సేకరణకు ఇంటింటికి రెండు చెత్త బుట్టలు, గ్రామాల్లో డంప్ యార్డులు ఏర్పాటు చెయ్యడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 26 లక్షల మరుగుదొడ్లు నిర్మించామన్నారు. మరో 16 లక్షలు మరుగుదొడ్లు నిర్మించవలసి ఉందన్నారు. జిల్లాలోని మెట్ట ప్రాంతంలో ప్రధాన రహదారులకు అనుసందానం చేస్తూ గ్రావెల్ రోడ్లు నిర్మాణానికి మార్చి నాలాకరు నాటికి నిధులు మంజూరు చేస్తామని ఆయన ఈ సదర్భంగా హామీ ఇచ్చారు.ప్రత్తిపాడు త్రాగు నిటి సమస్య పరిష్కారానికి త్వరలో రూ40 కోట్లు మంజూరు చేస్తామన్నారు.ఈ సమస్యలను స్తానిక ఎమ్మెల్యే తన దృష్టికి అనేక సార్లు తీసుకువచ్చారన్నారు.పంచయితీరాజ్ ద్వారా ప్రత్తిపాడు నియోజకవర్గానికి ఇప్పటి వరకు రూ.156 కోట్లు వివిధ పనులకు నిధులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి టెన్‌స్టార్స్ పథకాన్ని ప్రవేశపెటుతున్నారన్నారు. ఈ పథకాల వల్ల మన ఇంటి నుండి గ్రామంలోని అందరి అభివృద్ధితో పాటు వ్యక్తిగత అభివృద్ధి ఏ శాతం మేరకు పథకాలు అమలౌతున్నావో తెలుసుకోనేందుకు సాంకేతిక విధానాల ద్వారా ఎప్పటికప్పుడు తెలుస ఎకోవడం జరుగుతుందన్నారు. రానున్న రెండు నెలల్లో వాటర్ గ్రిడ్ ప్రారంభించి ప్రతీ ఇంటికి వ్యక్తిగత కుళాయుల అందిస్తామన్నారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి అటు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇటు ఆయన తనయుడు మంత్రి లోకేష్‌లు ఆహర్నిషలు పాటుపడుతున్నారన్నారు. ప్రత్తిపాడు నియోజక వర్గంలో గ్రామాల్లో రహదారులు, డ్రైయిన్లు, త్రాగునీరు సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి లోకేష్‌ను సభాముఖంగా స్థానిక ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు కోరారు. అనంతరం రైతులకు రైతురథం పథకం ద్వారా లబ్ధిదారులకు మంత్రి లోకేష్ చేతులు మీదుగా ట్రాక్టర్లను అందజేశారు. డిసిసిబి చైర్మన్ వరుపుల రాజా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జెడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్, కాకినాడ ఎంపీ తోట నరసింహం, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి సమన్వయ కర్త పర్వత రాజుబాబు, టిడిపి జిల్లా అధ్యక్షులు నామన రాంబాబు, ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రత్యేక అధికారి జ్యోతి, ఎంపిపి బత్తుల లోవకుమారినాగార్జున, మండల పార్టీ అధ్యక్షులు గొంతిన సురేష్, ఎఎంసి చైర్మన్ కొమ్ముల కన్నబాబు, ఆర్డీవో విశ్వేశ్వరరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.













ఫిబ్రవరి నుంచి చంద్రన్న పెళ్ళి కానుక

చింతలపూడి శాసనసభ్యురాలు పీతల సుజాత

కామవరపుకోట,మనం న్యూస్ : గత ప్రభుత్వాల హయాంలో పాలకులు ఏసి గదుల్లో కూర్చుని ప్రజలను పట్టించుకునే వారు కాదని చింతలపూడి శాసనసభ్యురాలు పీతల సుజాత విమర్శించారు. శనివారం కామవరపుకోట మండలంఉప్పలపాడు గ్రామంలో జరిగిన జన్మభూవిమాఊరు కార్య క్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా చిన్న పిల్లలతో కలసి ఆమె కోలా కార్యక్రమంలో పాలునంచుకున్నారు. పిల్లలకు చదువుతో పాటు ఆటపాటలు నెర్పించాలని తెలిపారు.ఈ



సందర్భంగా ఎమ్మెల్యే పీతల సుజాత మాట్లాడుతూ నాడు తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ లు కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రజలను కట్టుబట్టలతో నడిరోడ్డుపై వదిలివేశారని, అందుకే ఆయా పార్టీలు కాలగర్భంలో కలిసిపోయాయని ఎమ్మెల్యే అన్నారు. చంద్రబాబు 64 సంవత్సరాల వయస్సులో 2,800 కిలో మీటర్లు పాదయాత్ర చేసి ప్రతి ఒక్కరి కష్ట సుఖాలు తెలుసుకుని, ఎటువంటి పధకాలు అందిస్తే బాగుంటుందని ఆలోచించారని, ప్రజలందరికీ ఒక్కో కుటుంబం నెలకు రూ.10 వేలు సంపాందించేలా టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని,ఎస్సీ,బీసీ,ఎస్టీ, మైనార్టీ కులాల వారికి చంద్రన్న పెళ్ళి కానుక వచ్చే ఫిబ్రవరి నుంచి అమలు అవుతుందని, ప్రతి ఒక్కరు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని, పెళ్ళి నాటికి ఈ కానుకలు అందజేయ డం జరుగుతుందని ఆమె అన్నారు. చింతలపూడి నియోజక వర్గంలో రూ.25 వేలు ఫించన్లు లబ్దిదారులకు అందజేస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కొత్త రేషను కార్డులు, ఫించన్లను ఎమ్మెల్యే సుజాత లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఘంటా సుధీర్‌బాబు, ఎంపీపీ మద్దిపాటి సుబ్బలక్ష్మి, ఎంఆర్వో నర్సింహరాజు, సర్పంచ్ జెల్లారావు,స్పెషల్ ఆఫీసరు రామకృష్ణ పాల్గొన్నారు.

మొదలైన సంక్రాంతి సంబరాలు

పెనుగొండ జనవరి 6 మనం న్యూస్ : హరిలో రంగహరి అంటూ హరిదాసు, డోలుతోడూడూ బసవన్నలు, రంగురంగుల ముగ్గులతో భోగిమంటలతో సిద్ధాంతం హోలీ ఏంజల్స్ ఇంగ్లీష్మీ డియం స్కూల్ వారు చేసిన సంక్రాంతి సంభరాలు అంతా ఇంతా కాదు గ్రామంలో ముందే సంక్రాంతి వచ్చేసిం ది అనే రీతిలో స్కూల్ వారు ఈ సంభరాలు మన సంస్కృతికి చిహ్నంగా ఎంతో వైభముగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ బిరుదుగంట రత్నరాజు, జెడ్పీటీసి రొంగల రవికు మార్ వేడుకలు చూసి సంభరమాచ్ఛర్యము పొందారు. ముందుగా సర్పం చ్, జెడ్‌పీటీలతో భోగిమంటలు వెలిగించి సంభరాలు ప్రారంభించారు, తరువా త పిల్లల ఆటపాటలు, డ్యాన్స్‌లతో సంక్రాంతి సంభరాల కార్యక్రమము అదిరిపోయాయి. స్కూల్ ప్రిన్సిపాల్ కర స్పాండెంట్ సంగీతా ప్రకాష్‌ని కార్యక్రమ మాలు తిలకించి అభినందించారు. కార్యక్రమములో పెనుగొండ వివేకబాల భారతి ప్రిన్సిపా ల్, మరియు కవురు శ్రీరామ్మూర్తి, విద్యార్థుల తల్లిండ్రులు స్కూల్ ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.



సావిత్రీబాయి పూలే జయంతిని ఉపాధ్యాయినిల దినోత్సవంగా ప్రకటించాలి

ఎస్ఎంసి చైర్మన్ బుజ్జి



నివాళులు అర్పిస్తున్న దృశ్యం



దేవరపల్లి, మనం న్యూస్ : ప్రప్రధమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా జడ్‌పి టిసి పాఠశాల దుద్దుకూరు నందు సావిత్రిభాయి పూలేకి నివాళులు అర్పించిరి. సర్పంచ్ కె సౌధామణి మాట్లాడుతూ మహిళా లోకానికి ఒక ప్రధమ ఉపాధ్యాయురాలుగా ఆమె సేవలు ఎన్నలేనివి అని కొనియాడిరి. ఎస్ఎంఎస్ చైర్మన్ కొడవటి బుజ్జిబాబు మాట్లాడుతూ సావిత్రిభాయిపూలే జయంతిని ఉపాధ్యాయుల దినంగా ప్రకటించినప్పుడే ఆమెకు అసలైన నివాళి అని అన్నారు. మహిళా లోకంనకు సరికొత్తగా నాంది పలికేందుకు ఆమె చేసిన కృషి పట్టుదల స్మంచుకొంటూ నవ భారత నిర్మాణం కొరకు విద్యార్థులు మహిళలు అంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి ఎస్ సుబ్రహ్మణ్యం, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందాలు నిర్వహిస్తే కఠినచర్యలు

ఎస్ఐ పి.వాసు



దేవరపల్లి, మనం న్యూస్ : మండలంలో ఎక్కడైనా, ఎంతటి వారైనా కోడిపందాలు, గుండాటలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని దేవరపల్లి ఎస్ఐ పి వాసు హెచ్చరించారు. గత రెండు రోజులగా మండలంలో అవగాహనా సదస్సులు నిర్వహిస్తూ ఆటోల ద్వారా గ్రామ గ్రామానా ప్రచారం నిర్వహిస్తున్నారు. అన్ని గ్రామాల్లో ప్లెక్స్‌బోర్డులు ఏర్పాటుచేసారు. కోర్టు ఉత్తర్వులు మేరకు ఎట్టిపరిస్థితుల్లో చట్టవ్యతిరేక క్రీడలకు తావివ్వమని సాంప్రదాయ ముసుగులో కుటుంబాలు వీధిన పడేసుకోవద్దని కోరారు. వాటికి బదులు వాలీబాల్, కబడ్డీ, ముగ్గుల పోటీలవంటి క్రీడలు నిర్వహించుకోవాలని సూచించారు.



దినఫలం (జనవరి 7)

మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1)

తలపెట్టిన పనులు నెరవేరుతాయి.ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి.ఆర్థికంగా పురోగతి సాధించే అవకాశాలున్నాయి. ఉద్యోగ పరిస్థితులు కూడా సానుకూలంగా ఉంటాయి.సహోద్యోగుల ఒత్తిడి పెరుగుతుంది.కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా పరిష్కారమవుతాయి.

వృషభం
(కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు.కానీ ఖర్చులు పెరిగి, ఒక్కోసారి అప్పులు చేయాల్సి వస్తుంది.పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నం అవుతారు.ప్రేమ వ్యవహారాల్లో ఆశించిన సహకారం లభించకపోవచ్చు.ఆరోగ్యం చికాకు కలిగిస్తుంది.ఉద్యోగ పరిస్థితులు నిరాశ కలిగిస్తాయి.

మిథునం
(మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఉద్యోగంలో పైఅధికారుల మెప్పు పొందుతారు.ఇష్టపడిన ప్రాంతానికి బదిలీ అయ్యే సూచనలున్నాయి.అదనపు బాధ్యతలు ఉంటాయి.ఆదాయం బాగానే ఉంటుంది.ప్రేమ, పెళ్లివ్యవహారాలకు అనుకూల సమయం.కోర్టు కేసులు అనుకూలంగా పరిష్కారం అవుతాయి.

కర్కాటకం
(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఇష్టం లేని ప్రాంతాలకు బదలీ అయ్యే సూచనలున్నాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఖర్చులు అదుపు తప్పుతాయి. ఆరోగ్యం కుదుటపడుతుంది. బంధుమిత్రులు అవసరానికి ఆదుకోరు. ఓ కుటుంబ సభ్యుడి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది.

సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. బంధుమిత్రులతో వాగ్వాదాలకు దిగకండి. ఆవేశకావేషాలకు ఇది సమయం కాదు. ఖర్చులకు కళ్లెం వేయాలి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ప్రేమ వ్యవహారాలు విజయవంతం కాకపోవచ్చు.

కన్య
(ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఇంట్లో మనశ్శాంతి నెలకొంటుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. అర్థాష్టమ శని కారణంగా తరచూ ఆరోగ్య సమస్యలు ఎదురవుతుంటాయి. కోర్టు కేసులు సంతృప్తికరంగా పరిష్కారం అవుతాయి. పని భారం బాగా పెరుగుతుంది.

తుల
(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

ఉద్యోగంలో తోటి ఉద్యోగులు తమ అవసరాలకు మిమ్మల్ని ఉపయోగించుకుంటారు. రియల్టీ రంగంలోని వారికి కలిసి వచ్చే కాలం. ప్రయాణాలు ఎక్కువవుతాయి. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు చాలావరకు ఫలిస్తాయి.

వృశ్చికం
(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అన్నట్టుగా ఉంటుంది.గృహ సమస్యలు చికాకు పెడతాయి.ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి.శుభ కార్యాలకు సంప్రదింపులు జరుపుతారు.ప్రేమల్లో తొందరపడకండి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఉద్యోగం మారడానికి గట్టి ప్రయత్నాలు చేస్తారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగంలో చికాకులు పెరుగుతాయి. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. ప్రేమలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

మకరం
(ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఇల్లు మారాలని నిర్ణయించుకుంటారు. స్థాన చలనానికి కూడా అవకాశం ఉంది. ఆదాయం బాగున్నా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి.పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ప్రయాణాలు చేయాల్సి రావచ్చు.

కుంభం
(ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అన్ని విధాలా అనుకూలమైన సమయం. వృత్తి ఉద్యోగాలలో అనుకూలత ఉంటుంది. సమాజంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆదాయం పెరుగుతుంది. బంధు మిత్రులకు సహాయం చేస్తారు. పిల్లలకు సంబంధించి శుభ వార్తలు వింటారు.

మీనం
(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆదాయానికి లోటు ఉండదు. అప్పులు తీర్చే ప్రయత్నం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. జీవిత భాగస్వామి ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి.

అర్హులైన పేదలందరికీ పింఛన్లు

ఏలూరు శాసనసభ్యులు బడేటి బుజ్జి

మనం ఏలూరు సిటీ : ఏలూరు నగరంలో ప్రతీనెలా 20 వేలమంది పేదలకు పెన్షన్లుఅందిస్తున్నామని ఫిబ్రవరిలో మరో 2 వేలమందికి క్రొత్తపెన్షన్లు అందించి తీరతామని శాసనసభ్యులు బడేటి బుజ్జి చెప్పారు. జన్మభూమి సందర్భంగా స్థానిక 4వ డివిజన్‌లో గర్బిణీ స్త్రీలకు సామూహిక శీమంతాలు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా బడేటి బుజ్జి మాట్లాడుతూ ఒక ఇంట్లో ఒక పెన్షన్ అనే కాకుండా ఒకే ఇంట్లో ఇద్దరికి కూడా అర్హతను బట్టి అందించి తీరతామని, ప్రతీ పేద కుటుంబం ఆనందంగా జీవించాలన్నదే ప్రభుత్వ ఉద్ధేశ్యమని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అర్హతగల ప్రతీ పేద కుటుంబానికి పెన్షన్ అందించాలన్నదే ప్రభుత్వ ఉద్ధేశ్యమని బడేటి బుజ్జి చెప్పారు. రాజకీయాలకు అతీతంగా పెన్షన్లు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో పేదల పెన్షన్ల పేరుతో పెద్ద ఎత్తున దోపిడీ జరిగిందని కొంతమందికి పెన్షన్లు ఇచ్చి మరికొంత మంది పేదల సొమ్మును దోచుకుని తిన్నారని ఈ



చంద్రన్న భీమా బాండ్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బడేటి బుజ్జి.

విషయంపై పూర్తిస్థాయి క్లారిటీ ఇచ్చి అర్హతగల ప్రతీ పేదకుటుంబానికి పెన్షన్ ఇవ్వడమే కాకుండా పెన్షన్ సొమ్ము మరొకరు దోచుకుండా వేలిముద్ర, ఐరిష్ ఆధారంగా మంజూరు చేస్తున్నామని ఇందులో కూడా సాంకేతిక లోపాలు తలెత్తితే ఇద్దరి సమక్షంలో ప్రత్యేక రిజిష్టరు ఏర్పాటుచేసి పెన్షన్లుఇచ్చి తీరుతున్నామని బడేటి బుజ్జి చెప్పారు. పెన్షన్ల పంపిణీలో పూర్తిస్థాయి పాదర్శకతతో వ్యవహరిస్తున్నామని బడేటి బుజ్జి చెప్పారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న మేయరు షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని మేయరు చెప్పారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద బ్రాబు ధ్యేయమని ఆమె చెప్పారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ పేదల జీవితాలను తీర్చిదిదద్దడానికి శాసనసభ్యులు బడేటి బుజ్జి ఆదర్శంగా వెనుకబడిన పేదలను చదివిస్తున్నారని ప్రతీ సంవత్సరం 20 లక్షల రూపాయలు వెచ్చించి పేదల బంగారు భవిష్యత్తుకు బడేటి బుజ్జి విద్యాదానం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాలా సుమతి, డిప్యూటి మేయరు నాయుడు పోతురాజు, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, కమిషనరు మోహనరావు, ఎఎంసి చైర్మన్ పూజారి నిరంజన్, ఏలూరు కార్పొరేషన్ విప్ గూడవల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామూహిక శీమంతాలు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అనంతరం జన్మభూమి కార్యక్రమంలో చంద్రన్న భీమా బాండ్లను పంపిణీ చేసారు.

జన్మభూమి మాఊరులో శ్రీమంతాలు

మేయరు షేక్ నూర్జహాన్

మనం ఏలూరు సిటీ : ఏలూరు నగరంలో 125 మంది గర్భిణీస్త్రీలకు సామూహిక శీమంతాలు కార్యక్రమాన్ని జన్మభూమి కార్యక్రమంలో చేస్తున్నామని ఏలూరు మేయరు షేక్ నూర్జహాన్ చెప్పారు. స్థానిక 3వ డివిజన్ బావిశెట్టివారిపేటలో ఐదుగురు గర్భిణీస్త్రీలకు శనివారం మేయరు సామూహిక శీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ప్రతీ ఏటా జనవరిలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో మహిళలను గౌరవించాలనే ఉద్ధేశ్యంతో గర్భిణీస్త్రీలకు సంప్రదాయబద్ధంగా గాజులు, పువ్వులు, పండ్లు, పోషకవిలువలతో కూడిన ఆహారపదార్ధాల కిట్‌ను అంస్తున్నామని నూర్జహాన్ చెప్పారు. ఇప్పటివరకూ నగరంలో 36 మంది గర్భిణీస్త్రీలకు శీమంతాలు నిర్వహించి గౌరవించడం జరిగిందని ఆయన చెప్పారు. పేదరికంలో జీవించే



సామూహిక శ్రీమంతాలు నిర్వహిస్తున్న మేయరు షేక్ నూర్జహాన్.

మహిళలకు పోషకాహారం అందక కాన్పుసమయంలో రక్తహీనతతో బాధలు పడుతున్నారని ప్రతీ మహిళా పోషకాహారంతో ఆరోగ్యవంతంగా జీవించాలనే ఉద్దేశ్యంతో గర్భిణీస్త్రీలకు నిత్యం పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తోందని నూర్జహాన్ చెప్పారు. కాన్పుసమయంలో తల్లిబిడ్డ క్షేమంగా ఉండేలా ఎటువంటి రక్తహీనతా లేకుండా ఉండేందుకు గర్బందాల్చిననాటినుండి అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రుడ్డుతోపాటు పోషక ఆహారపదార్ధాలను అందిస్తున్నారని మేయరు చెప్పారు. ముఖ్యంగా మురికివాడ ప్రాంతాల్లోని గర్భిణీస్త్రీలపై అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి విధిగా పోషకాహారం తీసుకునేలా శ్రద్ధ వహించాలని అప్పుడే ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందని ఆమె చెప్పారు. అన్నప్రాశన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని ఇప్పటివరకూ 12 మంది చిన్నారులకు అన్నప్రాశన నిర్వహించగా ఈనెల 11వ తేదీలోగా మరో 28 మంది చిన్నారులకు అన్నప్రాశన నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో 3వ డివిజన్ కార్పొరేటర్ గాడి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

అన్నే జీవితం ఆదర్శనీయం

మనం ఏలూరు సిటీ : ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, రైతు, వ్యవసాయ కార్మిక జిల్లా ఉద్యమ నిర్మాణల్లో ఒకరు అమరజీవి అన్నే వెంకటేశ్వరరావు జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని బాబూరావు అన్నారు. స్థానిక పవరు పేటలోని రైతు, వ్యవసాయ కార్మిక, కౌలురైతు సంఘాల జిల్లా కార్యాలయంలో అన్నే వర్ధంతి సభ శనివారం జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. సభకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుత్తికొండ వెంకటకృష్ణారావు అధ్యక్షత వహించారు. చింతకాయల బాబూరావు మాట్లాడుతూ మెట్ట, ఏజెన్సీ, కొల్లేరు ప్రాంతాల్లో రైతు, వ్యవసాయ కార్మికుల సమస్యలపైన, భూసమస్యలపై జరిగిన



పోరాటాలకు ఆయన నాయకత్వం వహించారన్నారు. ప్రజాఉద్యమాల్లో13 సంవత్సరాలకు పైగా జైలు జీవితం గడిపి అందరి మన్నలు పొందిన ధన్యజీవి అన్నే అని ఆయన కొనియాడారు. అనే స్పూర్తితో ప్రజాఉద్యమాలను మరింతగా సమరశీలంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, సిఐటియు నాయకులు బి.సోమయ్య, పి. కిషోర్, ఐద్వానాయకురాళ్లు కల్పన, హరీషా దుర్గా, కె. విజయలక్ష్మి రైతు సంఘం నాయకులు కట్టా భాస్కరరావు కె. సుధీర్ వృత్తి సంఘాల నాయకులు పి. ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దు చెక్‌పోస్టు వద్ద విజిలెన్స్ తనిఖీలు

జీలుగుమిల్లి, మనం న్యూస్ :స్థానిక ఫారెస్ట్ చెక్‌పోస్టు మరియు ఆర్‌టిఏ చెక్‌పోస్ట్ వద్ద శనివా రం నిర్వహించిన విజిలెన్స్ తనిఖీలలో రూ.4,16,625లు అసరాధ రుసుము వసూలు చేసినట్లు విజిలెన్స్ సిఐ ఎన్‌వి.భాస్కరరావు తెలిపారు.దీనిలో వ్యవసాయ మార్కెట్ చెక్‌పోస్ట్ నుండి రూ.1,96,965లు ఆర్‌టిఏ నుండి రూ.2,16, 660లు ఫారెస్ట్ నుండి రూ. 1000లు వసూలు చేశారని కాగా సంక్రాంతి పండుగ సీజన్ కావడంతో అధికంగా అపరాధ రుసుము వసూలు అయినట్లు తెలుస్తుంది.ఈ కార్యక్రమంలోహెడ్‌కానిస్టేబుల్‌పి.రాధాకృష్ణ,పిసి.దుర్గా శంకర్, ఎమ్‌విఐ టి.రాం బాబు, ఎఫ్ఎస్‌వో వి. ధర్మారావు,జెఎమ్‌సి ఆర్‌వి.కళాధర్, ఈసి ఎమ్ .రాజేష్ సిబ్బందిరాఘవులు,శ్రీను,నాగేంద్రపాల్గొన్నారు.

ఏజెన్సీలో షార్ట్ ఫిలిం సందడి

బుట్టాయగూడెం మనంన్యూస్ : ఏజెన్సీలో గిరిజనుల స్థితిగతులను తెలియజేసేందుకు షార్ట్ ఫిలింద్వారా మరో సారి సభ్యసమాజానికి పరిచేయం చేసేందుకు మాజీ హోంమంత్రి, సిని నిర్మాత, చేగొండ హరిరామజోగయ్య నేతృత్వంలో బుట్టాయగూడెం మండలంలోని దండిపూడి గ్రామంలో గిరిజనుల వైద్య, స్థితిగతులు పై పలు సన్నివేశాలను శనివారం చిత్రీకరించారు.గత రెండు రోజుల నుండి బుట్టాయిగూడెం మండలంలోని పలు గ్రామాల్లో షార్ట్ ఫిలిమ్ చిత్రీకరించడంతో గిరిజనులు ఇక్కడకు చేరుకుని ఎంతో ఆసక్తిగా తిలకించారు. దేవుళ్ళు సినిమా సూపర్‌డూపర్ హిట్ చేసిన కరాటం రాంబాబు, చేగొండ హరిరామజోగయ్యలు కలిసి ఈ



స్థానిక లైబ్రరీలో మాజీ హోంమంత్రి హరిరామజోగయ్య షార్ట్‌ని చిత్రీకరిస్తున్న దృశ్యం

షార్ట్ ఫిలింకు నడుం బిగించటం ప్రాధాన్యత చేకూరింది.బుట్టాయగూడెం లోని శాఖ గ్రంథాలయంలో, దండిపూడి గ్రామంలో రెండురోజుల పాటు ఈ షార్ట్ ఫిలీమ్ ను తీస్తున్నట్లు డైరెక్టర్ రాజేంద్రకుమార్ తెలిపారు. షార్ట్ ఫిలిం ఎల చూపిస్తారన్నది ఈ ప్రాంతంలో చాల మందికి అంతగా తెలియదు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల మనుగడ, సంస్కృతి, సంప్రదాయాలతో పాటు అటవి ప్రాంతాన్ని కూడ ఈ షార్ట్ ఫిలింలో ఆకర్షణియంగా చూపించేందుకు అన్ని జాగ్రత్తలను నిర్మాతలు తీసుకున్నారు. ఈ షార్ట్ ఫిలింకి డైరెక్టర్ రాజేంద్రకుమార్, కెమెరామెన్ మోహన్‌విశ్వనాథ్, మేనేజర్ బండారు బాబు, కూచిపూడి రమేష్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు దారా శిఖమణి, తదితరులు ఉన్నారు.

జన్మభూమి - మాఊరులో ఎమ్మెల్యేను నిలదీసిన గ్రామస్థులు

కామవరపుకోట, మనం న్యూస్ : టి.నరసాపురం మండలం మల్లుకుంటలో శనివారం జన్మభూమిమాఊరు కార్యక్రమంలో గ్రామస్తులు ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ ని నిలదీశారు. గత 6నెలల క్రితం పంచాయితీ బిల్డింగ్ ను ప్రారంభించారని, 3నెలల్లో పంచాయితీ బిల్డింగ్ పూర్తి చేస్తామంటూ వరాల జల్లులు కురిపించారని, కాని ఎక్కడ పూర్తి చేశారంటూ గ్రామస్తులు ఎమ్మెల్యే ను నిలదీశారు. దీనిక ఎమ్మెల్యే సెక్రటరీ ని వివరణ అడగ్గా ఇది కోర్టులో వుందని, ఈ మధ్యనే గ్రామసభ పెట్టమని కోర్టు నుండి గైడ్‌లెన్స్ ఇచ్చారని, రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే శ్రీనివాస్ అధికారులపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ప్రజలను రెచ్చకొడితే ఇలాగే ఉంటుందని, మీరు చేసే పనులవల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఆగ్రహించారు.తూమ్మూర్తి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకం కింద పంట భూములు అప్పగించే రైతులకు టి.నర్సాపురం మండలంలోని పుట్రేపు ప్రాంతంలో రూ.21 ఇచ్చారని, మా ప్రాంతంలో రైతులకు మాత్రం రూ.15 లక్షలు ఇస్తామంటున్నారని తెలిపారు.దీనిపైఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ నేను ఓ రైతునేనని, ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిలో పెడతానని అన్నారు. చింతపూడి ఎత్తిపోతల పథకం ఫేస్ 1 పనులు వదిలేసి ఫేస్ 2 పన్నులు జరుగుతున్నాయని, పోలాలు పోయింది మావని, ముందుగా గోదావరి నీళ్ళు కృష్ణ జిల్లాకు వెళుతున్నాయని మాకంటే నెల రోజుల ముందు వారు వరి నాట్లు వేస్తున్నారని.పట్టిసీమ ఎత్తిపోత్తల పథకంతో కొన్ని వందల మంది రైతులు నష్టపోయారని కాని మా జిల్లాలో వరినాట్లు వేసుకోవడానికి నోచుకోలేదని, పట్టిసీమ నీళ్లను మాకు కాదని కృష్ణాకు మాత్రమేనని తెలుస్తుందని, అందుకే చింతలపూడి ఎత్తిపోతల కాలువ పనులు అడ్డుకుంటామని లేదంటే మాకు ఎకరాకురూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని కొందరు రైతులు ఆరోపించారు.6నెలలుగా మాకు జీతాలు రావడం లేదని, మాకు ఇచ్చే జీతమే అంతంతా మాత్రమేనని



మాపై దయ చూపాలి అంటూ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ కు ఆశ వర్కర్లు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ తుమ్మూరి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ గాది రాజేంద్రప్రసాద్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ జయవరపు శ్రీరామమూర్తి,ఎంపీపీ శీలం వెంకటేశ్వరావు, జడ్పీటీసీ నల్లూరి వెంకటచలపతిరావు,సొసైటీ అధ్యక్షులు పేరుబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొండి

బుట్టాయిగూడెం, మనంన్యూస్ : మండలంలోని రాజనగరం, కోర్సావారిగూడెం గ్రామ పంచాయితీలో శనివారం జన్మభూమిమాఊరు కార్యక్రమం నిర్వహించారు.కోర్సావారిగూడెం గ్రామంలో నిర్వహించిన జన్మభూమిమాఊరు కార్యక్రమానికి ఎమ్‌పిడివో ఎస్‌ఎస్‌ఎస్ ప్రసాద్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిధిగా మండల ప్రత్యేక అధికారి రామోహన్‌రావు పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన లబ్ధిదారుల నుండి వినతులను స్వీకరించారు.గ్రామంలోని వృద్ధులకు ఫించన్లు, కొత్త రేషన్‌కార్డులను అందచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కె.లక్ష్మణరావు, హౌసింగ్ శాఖ సిబ్బంది శ్రీను, తదితరులు పాల్గొన్నారు.అలాగే రాజనగరంలో నిర్వహించిన గ్రామ సభకు ఇన్‌చార్జ్ తహశీల్దార్ ఉదయ్ అధ్యక్షత వహించారు. గ్రామంలోని వృద్ధులకు ఫించన్లు అందజేశారు. డ్వాక్రా సంఘాల మహిళలకు చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎమ్.ఎల్లమ్మ ఎపియమ్ ఆడమిల్లి రామారావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ ఎలైట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

కాకినాడ, మనం న్యూస్ : లయన్స్ ఎలైట్ క్లబ్ ఆధ్వర్యంలో వినూత్న సేవా కార్యక్రమాలకు క్లబ్ ఫౌండర్ ముంజులూరి విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. స్థానిక చల్లా ఫంక్షన్ హాల్‌లో జరిగిన లయన్స్ ఫ్యామిలీ గెట్‌టుగేదర్ సమావేశంలో సభ్యుల సహకారంతో విద్యనుఅభ్యసిస్తున్న ముగ్గురువిద్యార్థులకు సైకిళ్ళను, సర్వెంట్ మేడ్‌కు బీరువా అందజేసారు. క్లబ్ అధ్యక్షులు అజ్జరపు మల్లిఖార్జునరావు అధ్యక్షత



విద్యార్థులకు సైకిళ్ళను పంపిణీ చేస్తున్న దృశ్యం

జరిగిన సమావేశంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లింగమల్లు కృష్ణమూర్తి ప్రత్యేక అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ లయన్స్ ఎలైట్ సభ్యులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని అన్నారు. వాడకుండా ఉండిపోయిన ఖరీదైన సైకిళ్ళను విద్యార్థులకు పంపిణీచేసిన తీరు స్ఫూర్తిదాయకమని అన్నారు. మనకు నిరుపయోగంగా వున్న వస్తువులు ఇతరులకు ఉపయోగం ఉంటే వాటిని జాగ్రత్తగా అందజేసే వినూత్న సేవా కార్యక్రమాన్ని లయన్స్ ఎలైట్ శ్రీకారం చుట్టడం సేవా సంస్థ లకు మార్గదర్శకంగా వుందన్నారు. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలనిర్వహణలో కుటుంబసభ్యులందరిని భాగస్వామ్యం చేయడంద్వారా సేవా కార్యక్రమాలపట్ల అవగా హణ చేసుకోవ డం వీలుటుం దని చెప్పారు. సభ్యులం దరి గృహాలలో అనేక గృహోపకర ణాలు, వస్త్రాలు,వాహనాలు, వినియోగిం డచని యెడల వాటిని అవసరమై నవారికి అందజే యడానికి లయన్స్‌ఎలైట్ ప్రత్యేకప్రోజెక్టును ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కందుకూరి చంద్రమౌళీశ్వర్, మాండలిక వెంకటశాస్త్రి, చల్లా నిరంజన్, సీతారామ, రవి కుమార్, శ్రీరామరాజు, నండూరి సుబ్బారావు, వెంకటరామారావు, శివకుమార్, శ్రీనివాస్, ఫణీంద్ర, కటకం శ్రీనివాస్, మూర్తి, డా. చంద్రగుప్తతో పాటు యానం, కాకినాడ, పరిసరప్రాంతాలలోవున్న లయన్స్ క్లబ్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంప్రదాయ నృత్య ప్రదర్శనను నిర్వహించిన స్థానిక రామకృష్ణ పబ్లిక్ స్కూల్‌లో ఐదవ తరగతి చదువుతున్న ఉమ అన్నమాచార్య గీతాలపై చేసిన నృత్యం సభికులను ఆకట్టుకుంది. అదేవిధంగా శ్రీలక్ష్మి స్రాశ్య, వాణీకిషోర్‌లు దశావతారాలనృత్యప్రదర్శనలు అద్భుతంగా చేసారు.

ఏపీ మోడల్ స్కూల్లో ఆరోతరగతికి ఆహ్వానం



శంఖవరం, మనం న్యూస్ :మండల కేంద్రమైన శంఖవరం లోని ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలోనికి 6వతరగ తిలోనికి ప్రవేశాలకు విద్యార్థు లకు ఆహ్వానం పలు కుతున్నామని ప్రిన్స్‌పాల్ జి.జ్యోతిలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఆయా పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు తమ పాఠశాలలో 20182019 విద్యాసంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాలు పొందేందుకు ధరఖాస్తులను ఈ నెల 10వ తేది నుండి 16 తేదీ వరకూ ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ధరఖాస్తు చేసిన రశీదులను తమ పాఠశాల పనిదినాలలో కార్యాలయంలో అందజేయాలన్నారు.ఏప్రిల్ 16న అభ్యర్ధులకుప్రవేశ పరిక్షలను నిర్వహిస్తామని వెల్లడించారు. ఎరిక్షార్థుల ఫలితాల ఆధారంగా 80 సీట్లను రిజర్వేషన్ పద్ధతిలో విద్యార్థులతో భర్తీ చేస్తామన్నారు. ఎస్.సి,ఎస్.టి సామాజిక వర్గాల అభ్యర్థులు పరిక్ష రుసుముగా రూ.50,ఇతర సామాజిక వర్గాల అభ్యర్థులు రూ.100 చెల్లించాలన్నారు. మరింత సమాచారం కోరే అభ్యర్థులు 9912142600, 8008319578 ఫోన్ నెంబర్‌లకు కార్యాలయ పనిదినాల్లో, వేళల్లో ఫోన్‌చేసి తెలుసుకోవచ్చునని ప్రిన్స్‌పాల్ జ్యోతిలక్ష్మి తెలిపారు.

10వరకు ప్రవచనాల పొడిగింపు



కాకినాడ, మనం న్యూస్ : స్థానిక జగన్నాథపురం విష్ణాలయంలో న్యాయవేదాంత శిరోమణి పండితులు సులేభావి నృశింహాచార్యులచే ప్రతీరోజు సాయంత్రం 6గం॥ల నుండి 7.30గం॥ దాకా జరుగుతున్న శ్రీమత్ భాగవత ప్రవచ నాలు భక్తుల విజ్ఞప్తిమేరకు ఈనెల 10వ తేదీవరకు పొడిగించినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ బడే గోవిందరావుతెలిపారు.భక్తులందరూఈఆధ్యాత్మికసేవనుసద్విని యోగంచేసుకో వాల్సింది గావిజ్ఞప్తిచేసారు.

జన్మభూమిని సద్వినియోగం చేసుకోవాలి



నడవపల్లి జన్మభూమి సభలో రేషన్‌కార్డు అందజేస్తున్న జడ్పీటీసీ తదితరులు

కాట్రేనికోన మనం న్యూస్ : అధికారులందరినీ ప్రజలవద్దకు తీసుకువెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం చేయడమే జన్మభూమి మా ఊరుకార్య క్రమం సదు ద్దేశమని, దీనిని సద్విని యోగం చేసుకోవాలని జన్మభూమి ప్రత్యేక అధికారిని ప్రసూన అన్నారు. శనివారం నడవపల్లిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎం.పి.పి. ఆకాశం సత్యనారాయణమూర్తి, జెడ్.పి.టి.సి. నాగిడి నాగేశ్వరరావుతో పాటు ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి యొక్క సందేశాన్ని ప్రజలకు తెలియపరచి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న చంద్రన్న భీమా, కార్పోరేషన్ ఋణాలు, తదితర పథకాల గూర్చి ప్రజలకు వివరించారు. అందరూ వ్యక్తిగత మరుగుదొడ్లను తప్పనిసరిగా నిర్మించుకోవాలన్నారు.ఓ.డి.ఎఫ్.ప్లస్ కార్యక్రమంలో భాగంగా మార్చి నెలాఖారు లోపు మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.వో రాంబాబు, ఎం.ఆర్.వో. ఎన్. రమేష్, ఈ.వో. పి.ఆర్.డి. వెంకటేశ్వర్రావు, సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, మండల టి.డి.పి. అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, నీటి సంఘం అధ్యక్షులు విత్తనాల బుజ్జి, బొమ్మిడి సూరిబాబు, రవీన్, పృధ్వీరాజు, విద్యుత్‌శాఖ ఏ.ఇ., పశువైద్యాధికారి ప్రవీణ్, ఎం.ఈ.వో. సత్యప్రసాద్, గెద్దాడ శ్రీను, బొక్కా చిన్న, గుత్తుల సూరిబాబు పలువురు సర్పంచ్‌లు, ఎం.పి.టి.సి.లు పాల్గొన్నారు.

సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

జాబ్ పాయింట్

సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

సిండికేట్ బ్యాంక్.. దేశవ్యాప్తంగా ఉన్న తన బ్రాంచ్‌ల్లో 500 ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఎంపికైనవారికి బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ విభాగంలో ఏడాది పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులో శిక్షణ ఇచ్చి జూనియర్ మేనేజ్‌మెంట్ గ్రేడ్/స్కేల్-1 హోదాల్లో పీవోగా నియామకం కల్పిస్తారు.

- **పోస్టు - ఖాళీలు:** పీవో - 500 (అన్‌రిజర్వ్‌డ్ - 252, ఓబీసీ - 135, ఎస్సీ - 75, ఎస్టీ - 38)
- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులు/తత్సమాన గ్రేడ్‌తో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు 55 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది.
- **వయసు:** 2017 అక్టోబర్ 1 నాటికి 20 -28 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ ఉన్న అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చ ఆధారంగా ఎంపిక ఉంటుంది.
- **పరీక్ష విధానం:** ఆన్‌లైన్‌లో నిర్వహించే పరీక్ష రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి ఆబ్జెక్టివ్ టెస్ట్, మరొకటి డిస్క్రిప్టివ్ టెస్ట్. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో భాగంగా రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, జనరల్ అవేర్‌నెస్ అనే నాలుగు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్ నుంచి 50 ప్రశ్నల చొప్పున మొత్తం 200 మార్కులకు 200 ప్రశ్నలు ఇస్తారు. తప్పుగా గుర్తించిన ప్రశ్నలకు నెగెటివ్ మార్కులు కూడా ఉంటాయి. రెండు గంటల వ్యవధిలో పరీక్ష రాయాలి. డిస్క్రిప్టివ్ టెస్ట్‌లో భాగంగా ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి రెండు ప్రశ్నలు 50 మార్కులకు ఇస్తారు. దీన్ని అర్హత పరీక్షగా మాత్రమే పరిగణిస్తారు. దీనికి కేటాయించిన సమయం 30 నిమిషాలు. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో నిర్దేశిత మార్కులతో ఉత్తీర్ణులైనవారిని మౌఖిక పరీక్ష, బృంద చర్చకు ఎంపిక చేస్తారు. ఆబ్జెక్టివ్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చల్లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
- **రెండు తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** చీరాల, చిత్తూరు, ఏలూరు, గుంటూరు, కడప, కాకినాడ, రాజమండ్రి, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
- **దరఖాస్తు రుసుం:** ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు రూ.100, మిగిలిన అభ్యర్థులకు రూ.600
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** **www.syndicatebank.in**



టీఎస్ ట్రాన్స్‌కోలో 1604 పోస్టులు

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ (టీఎస్ ట్రాన్స్‌కో) 1604 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టులు - ఖాళీలు:** జూనియర్ లైన్‌మ్యాన్ (జేఎల్‌ఎం) - 1100, సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) -174, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) - 330 (ఎలక్ట్రికల్-250, సివిల్ - 49, టెలికాం - 31)
- **వేతన శ్రేణి:** జేఎల్ఎం - రూ.15,585-రూ.25,200; సబ్ ఇంజనీర్/ఎలక్ట్రికల్ - రూ.20,535-రూ.41,155; ఏఈ-రూ.41,155-రూ.63,600.
- **అర్హతలు:** జేఎల్‌ఎం: పదో తరగతి/తత్సమానంతోపాటు ఎలక్ట్రికల్/వైర్‌మ్యాన్ ట్రేడ్‌లో ఐటీఐ లేదా ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో రెండేళ్ల ఇంటర్మీడియెట్ ఒకేషనల్ కోర్స్ ఉత్తీర్ణత.
- **సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్):** ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ/డిప్లొమా/తత్సమానం
- ఏఈ: సంబంధిత విభాగాలను బట్టి ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/సివిల్/టెలికమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ/ఏఎంఐఈ ఎగ్జామినేషన్‌లో సెక్షన్ 'ఎ', సెక్షన్ 'బి' ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయసు:** జేఎల్‌ఎంకు 18-35 ఏళ్లలోపు; సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), ఏఈ పోస్టులకు 18-44 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనల మేరకు గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా ఉంటుంది. జేఎల్‌ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులకు 80 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నపత్రంలో రెండు సెక్షన్లు ఎ, బి ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో 65 ప్రశ్నలు ఇస్తారు, ఇందులో జేఎల్‌ఎంకు ఐటీఐ, సబ్ ఇంజనీర్‌కు డిప్లొమా ట్రేడ్ నుంచి ప్రశ్నలు ఉంటాయి. సెక్షన్ -బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ రెండు పోస్టులకూ ఉమ్మడిగా ఉంటుంది. ఇందులో 15 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- ఏఈ పోస్టులకు రాతపరీక్ష 100 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలతో నిర్వహిస్తారు. ఇందులోనూ రెండు సెక్షన్లు ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో సంబంధిత విభాగం నుంచి 80 ప్రశ్నలు, సెక్షన్-బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ నుంచి 20 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- **గమనిక:** జేఎల్‌ఎం పోస్టుల అభ్యర్థులకు పోల్/టవర్ క్లైంబింగ్ నిర్వహిస్తారు. ఇందులో ఉత్తీర్ణులైతేనే ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు రుసుం:** రూ.220 (అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు రూ.100 + ఎగ్జామినేషన్ ఫీజు - రూ.120); ఎస్సీ/ఎస్టీ/బీసీ/దివ్యాంగులకు ఎగ్జామినేషన్ ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **జేఎల్‌ఎం పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేది:** జనవరి 20, 2018
- **సబ్ ఇంజనీర్ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేది:** ఫిబ్రవరి 5, 2018
- **ఏఈ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేది:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** **tstransco.cgg.gov.in**

ఎయిమ్స్‌లో సీనియర్ రీసెర్చ్ ఫెలో

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్).. సీనియర్ రీసెర్చ్ ఫెలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఎస్ఆర్ఎఫ్)
- **వ్యవధి:** నవంబర్ 2020 వరకు
- **వేతనం:** నెలకు 28,000తోపాటు 24 శాతం హెచ్ఆర్ఏ
- **అర్హత:** ఎంఎస్సీ (లైఫ్ సైన్సెస్), నెట్/గేట్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల పరిశోధన అనుభవం. మాలిక్యులర్ బయాలజీ, మైక్రోరరీ ఆర్ఎన్ఏ ప్రొఫైలింగ్ తదితర అంశాల్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** **www.aiims.edu**

సీఐఎస్ఎఫ్‌లో 118 పోస్టులు

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) .. స్పోర్ట్స్ కోటాలో 118 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

పోస్టులు - ఖాళీలు - అర్హతలు

1. **అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎగ్జిక్యూటివ్):** 31 పోస్టులు

- **అర్హత:** బ్యాచిలర్ డిగ్రీ
- **వయోపరిమితి:** 20-25 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 170 సెం.మీ, ఛాతీ - 80-85, మహిళలు 157 సెం.మీ ఎత్తు ఉండాలి.

2. **హెడ్ కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ):** 87 పోస్టులు

- **అర్హత:** 10+2 ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయోపరిమితి:** 23 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 167 సెం.మీ, ఛాతీ - 81-86, మహిళలు 153 సెం.మీ ఎత్తు ఉండాలి.
- **వైద్య ప్రమాణాలు:** రెండు పోస్టులకు అభ్యర్థులు ఎలాంటి దృష్టి దోషం లేకుండా ఉండాలి.

విభాగాలు - ఖాళీలు

1. **అథ్లెటిక్స్ (మెన్):** 10 పోస్టులు
2. **అథ్లెటిక్స్ (ఉమెన్):** 10 పోస్టులు
3. **బాక్సింగ్ (మెన్):** 4 పోస్టులు
4. **బాక్సింగ్ (ఉమెన్):** 5 పోస్టులు
5. **బాస్కెట్‌బాల్ (మెన్):** 10 పోస్టులు
6. **ఫుట్‌బాల్ (మెన్):** 10 పోస్టులు
7. **జిమ్నాస్టిక్స్ (మెన్):** 3 పోస్టులు
8. **హాకీ (మెన్):** 6 పోస్టులు
9. **జూడో (మెన్):** 5 పోస్టులు
10. **జూడో (ఉమెన్):** 5 పోస్టులు
11. **షూటింగ్ (మెన్):** 10 పోస్టులు
12. **షూటింగ్ (ఉమెన్):** 6 పోస్టులు
13. **స్విమ్మింగ్ (మెన్):** 8 పోస్టులు
14. **వాలీబాల్ (మెన్):** 10 పోస్టులు
15. **రెజ్లింగ్ (మెన్):** 6 పోస్టులు
16. **వెయిట్ లిఫ్టింగ్ (మెన్):** 5 పోస్టులు
17. **వెయిట్‌లిఫ్టింగ్ (ఉమెన్):** 5 పోస్టులు

- **ఎంపిక:** సంబంధిత క్రీడా ఈవెంట్‌లో ట్రైల్ టెస్ట్, ప్రొఫిషియెన్సీ టెస్ట్, ఫైనల్ సెలెక్షన్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు రుసుం:** రూ.100. ఎస్సీ, ఎస్టీలకు, ఎక్స్‌సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తి చేసిన దరఖాస్తులను, సర్టిఫికెట్లను నోటిఫికేషన్‌లో సూచించిన చిరునామాలకు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 25, 2018
- **వెబ్‌సైట్:** **http://www.davp.nic.in/**

యూపీఎస్సీలో వివిధ పోస్టులు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ).. కాంట్రాక్ట్, తాత్కాలిక పద్ధతిలో అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్, అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు - ఖాళీలు:

1. **అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్:** 4 పోస్టులు
2. **అసిస్టెంట్ డైరెక్టర్:** 3 పోస్టులు
3. **డిప్యూటీ డైరెక్టర్:** 1 పోస్టు
4. **అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్):** 1 పోస్టు

- **వయోపరిమితి:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు 40 ఏళ్లు, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు 35 ఏళ్లు, డిప్యూటీ డైరెక్టర్‌కు 43 ఏళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులకు 55 ఏళ్లు మించరాదు.
- **అర్హతలు:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి లా డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలి లేదా తత్సమానం. అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు డిగ్రీలో హిందీ ఒక సబ్జెక్టుగా లేదా హిందీ మీడియంలో చదివుండాలి. హిందీ స్టెనోగ్రఫీలో ఏడాది డిప్లొమా చేసి ఉండాలి. డిప్యూటీ డైరెక్టర్ పోస్టుకు బీటెక్ లేదా బీఈ ఉత్తీర్ణత లేదా తత్సమానం. అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుకు బీఈ/బీటెక్‌తోపాటు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు రుసుం:** రూ.25 ఎస్‌బీఐ బ్రాంచ్‌లో క్రెడిట్ కార్డ్/డెబిట్ కార్డ్/ఆన్‌లైన్ విధానం/నగదు చెల్లించాలి. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు/మహిళలకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 11, 2018
- **వెబ్‌సైట్:** www.upsc.gov.in

ఎన్ఐటీ - పాట్నాలో టీచింగ్ పోస్టులు


నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - పాట్నా.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అసిస్టెంట్ ప్రొఫెసర్/అసోసియేట్ ప్రొఫెసర్/ప్రొఫెసర్
- **మొత్తం ఖాళీలు:** 122
- **ఖాళీలున్న విభాగాలు:** సివిల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్/ఆర్కిటెక్చర్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.

వేతన శ్రేణి:

- **అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్):** రూ.15,600- రూ.39,100, గ్రేడ్ పే- 6000
- **అసిస్టెంట్ ప్రొఫెసర్:** రూ.15,600-రూ.39,100, గ్రేడ్ పే- 8000
- **అసోసియేట్ ప్రొఫెసర్:** రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-9500
- **ప్రొఫెసర్:** రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-10500
- **ప్రొఫెసర్ (హెచ్ఏజీ):** రూ.67,000 - రూ.79,000
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాల జత చేసి ద డైరెక్టర్, ఎన్ఐటీ పాట్నా, అశోక్ రాజపాత్, పాట్నా-800005కు స్పీడ్/రిజిస్టర్డ్ పోస్టులో పంపాలి.
- **దరఖాస్తు రుసుం:** రూ.600, ఎస్సీ, ఎస్టీలకు రూ.300
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 22, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేదీ:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.nitp.ac.in

నిమ్‌హాన్స్‌లో డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్.. డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు:** 4
- **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత.
- **వయోపరిమితి:** 40 ఏళ్లు మించరాదు.
- **వేతన శ్రేణి:** నెలకు 60,000
- **ఫీజు:** ఎస్సీ, ఎస్టీలకు రూ.250, ఇతరులకు 500
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తిచేసిన దరఖాస్తును, సర్టిఫికెట్లను 'ది రిజిస్ట్రార్, ఎన్ఐఎంహెచ్ఏఎన్ఎస్, పీబీనంబర్ 2900, హోసూర్ రోడ్, బెంగళూరు-560029, ఇండియా' కు పంపాలి. ■ **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 20, 2018
- **వెబ్‌సైట్:** www.nimhans.ac.in

ఎస్‌బీఐలో 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు


స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ).. 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- డిప్యూటీ మేనేజర్/మేనేజర్ (ఇంటర్నల్ ఆడిట్)
- **అర్హత:** సీఏ/సీఐఎస్ఏ ఉత్తీర్ణత. ఏదైనా బ్యాంకులో కనీసం రెండేళ్ల పని అనుభవంతోపాటు కంప్యూటర్ నైపుణ్యాలు ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్లకు మించకూడదు.
- **ఎంపిక:** రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **రాత పరీక్ష తేదీ:** ఫిబ్రవరి 25, 2018
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** 600
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 28, 2017
- **వెబ్‌సైట్:** www.sbi.co.in

ఈసీజీసీలో 32 పీవో పోస్టులు

ఎక్స్‌పోర్ట్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీజీసీ) ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో)**
- **మొత్తం పోస్టులు:** 32
- **విభాగాల వారీ ఖాళీలు:** అకౌంట్స్-5, లీగల్-5, కంపెనీ సెక్రటరీ 1, యాక్చుయరీ-2, ఐటీ-2, ఎకనామిక్స్-2, కామర్స్-3, జనరలిస్ట్- 12.
- **అర్హత:** బీఈ/బీటెక్/ఎంసీఏ/ఎంఏ/సీఏ/ఐసీడబ్ల్యూఏ/ఏసీఎస్/ఎల్ఎల్‌బీ/ఎల్ఎల్ఎం ఉత్తీర్ణత.
- **వయసు:** 30 ఏళ్లకు మించకూడదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు సడలింపు ఉంటుంది.
- **వేతన శ్రేణి:** రూ.32,795 - రూ.55335
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ.600
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 15, 2018
- **ఆన్‌లైన్ పరీక్ష:** ఫిబ్రవరి 2018
- **వెబ్‌సైట్:** www.ecgc.in



ఎన్ఐటీ సూరత్‌లో టీచింగ్ పోస్టులు

సర్దార్ వల్లభాయ్‌పటేల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - సూరత్.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టులు:** 19
- **విభాగాలు:** మెకానికల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/కెమికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్/అప్లైడ్ ఫిజిక్స్/అప్లైడ్ మ్యాథమెటిక్స్ అండ్ హ్యూమానిటీస్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని పూర్తిచేసి దానికి ఇతర సర్టిఫికెట్ల నకళ్లను జత చేసి 'ద రిజిస్ట్రార్, సర్దార్ వల్లభాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సూరత్-395007, గుజరాత్'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** http://www.svnit.ac.in/

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో 125 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- మొత్తం పోస్టుల సంఖ్య: 125
- **అర్హత:** పీజీ, పీహెచ్‌డీతోపాటు నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
- **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత ప్రింటవుట్ తీసుకుని ఇతర ధ్రువపత్రాలు జత చేసి 'రిజిస్ట్రార్, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి-517502' కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఫిబ్రవరి 2, 2018
- **వెబ్‌సైట్:** https://www.svuniversity.edu.in/

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్.. గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

గెస్ట్ ఫ్యాకల్టీ - 07


- **అర్హత:** ఎంబీఏ/పీహెచ్‌డీతోపాటు సంబంధిత రంగంలో పదేళ్ల అనుభవం ఉండాలి. ■ **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** పూర్తి వివరాలతో కూడిన సీవీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, డాక్టర్ సీఆర్ రావు రోడ్, సెంట్రల్ యూనివర్సిటీ పోస్ట్, హైదరాబాద్-500046'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 15, 2018
- **వెబ్‌సైట్:** https://www.uohyd.ac.in/

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్

అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- **విభాగాలు:** ఆంధ్ర భారతి (తెలుగు) - 3, కామర్స్ -2, ఎకనామిక్స్ -7, ఇంగ్లిష్ -కంపేరిటివ్ లిటరేచర్-4, హిస్టరీ-2, లా-2, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్-2, మేనేజ్ మెంట్-1, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ -7, రూరల్ డెవలప్‌మెంట్ అండ్ సోషల్ వర్క్ -5, సోషియాలజీ - 4, బయోకెమిస్ట్రీ - 2, బోటనీ- 3, కెమిస్ట్రీ-2, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 1, జాగ్రఫీ - 3, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ యూఎస్ఐసీ - 5, మ్యాథమెటిక్స్ - 6, మైక్రోబయాలజీ -4, ఫార్మసీ - 1, ఫిజిక్స్-1, పాలిమర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 5, స్టాటిస్టిక్స్-3, జువాలజీ-3, సివిల్ ఇంజనీరింగ్ -1, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-1, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ -1, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్-1, మెకానికల్ ఇంజనీరింగ్-1
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో పీజీతోపాటు పీహెచ్‌డీ నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణత.
- **ఎంపిక:** ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు, హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'ద రిజిస్ట్రార్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, అనంతపురం-515003'కు పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 26, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేదీ:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.skuniversity.ac.in



గుర్రాల పరుగు పందాలు

తుని, మనం ప్రతినిధి : రాష్ట్ర స్థాయిలో గుర్రం అందం మరియు పరుగు పందేలు అత్యంత వేడుకగా నేడు తుని మండలం తిమ్మాపురంలో జరగనున్నాయి. వివరాల్లోకి వెళితే వై.ఆర్.కె స్పోర్స్ కల్చరల్ అసోసియేష మరియు యనమల పొండేషన్ ఆధ్వర్యంలో గుర్రాల అందాల మరియు పరుగు పందాలను నిర్వహిస్తున్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో అన్ని ప్రాంతాల నుండి వివిధ రకాల మేలు జాతి గుర్రాలు ఈ ఉత్సవం కొలువతీర నున్నాయి. మేలు జాతి గుర్రాల సంపదను వృద్ధి చేయడం, అవగాహాన కల్గించడమే ధ్యేయంగా ఈ వేడుకను నిర్వహిస్తున్నారు. అందం, ఠీవి, రాజసం, వేగంలో ఈ గుర్రాలను పరీక్షించడానికి ఈ పోటీని నిర్వహించనున్నారు. సంక్రాంతి పండుగ



సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఈ పోటీలకు కుటుంబ సమేతంగా ప్రజలు హాజరవ్వాలని కార్యక్రమ నిర్వహకులు కోరారు. ఈ కార్యక్రమానికి రెమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఆర్ధిక మంత్రి



యనమల రామకృష్ణుడు, ఎమ్.పి తోట నరసింహాం, జెడ్పీటీసీ ఛైర్మెన్ జ్యోతుల నవీన్, డిసిసిబీ ఛైర్మన్ వరుపుల రాజా, మనమల నాగేశ్వర్రావు హాజరుకానున్నారు.

జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పితాని



ఆకివీడు, మనం న్యూస్: ప్రజల అవసరాలు ఆకాంక్షలు నెరవేర్చినంత కాలమే ఎవరినైనా ఆదరిస్తారని లేకుంటే ఎంతటివారనై ఓటమి చెందాల్సిదేనని కార్మిక ఉపాధి కల్పన శాఖా మంత్రి పితాని సత్యనారాయణ స్పష్టం చేసారు. శనివారం సిద్దాపురం జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పితాని మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారితనంగా వుంటూ సంక్షేమ ఫలాలు క్రిందిస్థాయి కూడా తీసుకువెళ్ళేందుకే జన్మభూమి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికలు అప్పుడే రాజకీయాలు చేయాలి అనంతరం గ్రామాభివృద్ధి వైపు దృష్టి సారించినప్పడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఎమ్మెల్యే కలువపూడి శివ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని అభినందించారు. ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ రూ. 72 కోట్ల రూపాయలతో నియోజకవర్గం మంచినీటి సమస్య పరిష్కారించనున్నామన్నారు. గ్రామాల్లో రహదారులు నిర్మించి, ప్రతీ ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందిస్తున్నమన్నారు. అనంతరం సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేసారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు, భూపతిరాజు తిమ్మరాజు, తోట ఏడుకొండలు, తోట శివాజి, ముత్యాల ఉమాదేవి, మన్నె లలితాదేవి, ప్రత్యేక అధికారి ఆదిశేషు, తహసిల్దార్ నాగార్జునరెడ్డి, ఎంపిడిఓ నాయని శ్రీదర్, తదితరులు పాల్గొన్నారు.

కెటిఎం స్టంట్‌షో





కాకినాడ, మనం న్యూస్: యురోపియన్ రేసింగ్ లెజండ్, కెటిఎం, ఊపిరితీసుకోలేనట్టి కెటిఎం స్టంట్ షోని కాకినాడలో నిర్వహించింది. ప్రొఫెషనల్ స్టంట్ రైడర్స్ చేత అద్భుతమైన స్టంట్ రైడ్స్ మరియు ట్రిక్స్‌ని ప్రదర్శింపచేసే క్రమంలో ఈ స్టంట్‌షోని నిర్వహించారు. ఈ స్టంట్ షోని స్పెన్సర్స్ సర్పవరం, కాకినాడ వద్ద నిర్వహించారు. ప్రొఫెషనల్ స్టంట్ రైడర్ల బృందం అత్యద్భుతమైన స్టంట్స్‌ని కెటిఎం డ్యూక్ బైక్‌లతో చేసారు. అమిత్‌నంది,

ప్రెసిడెంట్-పొబైకింగ్, బజాజ్ ఆటో లిమిటెడ్ మాట్లాడుతూ హైఫెర్‌ఫార్మెన్స్ రేసింగ్ బైక్‌లకి కెటిఎం బ్రాండ్ ప్రసిద్ధి. మేం ఎప్పుడూ కూడా మా వినియోగదారుల ఉత్తేజకరమైన సాహస అనుభూతులని సొంతం చేసుకోవాలని కోరుకుంటుంటా. వీటినే కెటిఎం బైక్‌లు అందిస్తుంటాయి. ప్రొఫెషనల్ స్టంట్స్‌ని ప్రతి ప్రధాన పట్టణంలోనూ నిర్వహించటంతో భవిష్యత్‌లో మరిన్ని పట్టణాలలో వీటిని నిర్వహించనున్నాం. కెటిఎం అనేది ఎక్స్‌క్లూజివ్ ప్రీమియం బ్రాండ్ మరియు ప్రత్యేకమైన కెటిఎం అనుభవాలని మా వినియోగదారులకి అందించేందుకు భరోసా కల్పిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వీక్షించే అవకాశం కల్పించారు. అత్యుద్భుతమైన ఈ విన్యాసాలు నగరాన్ని తుఫానులా చుట్టాయి. ఇప్పటికవరకూ కెటిఎం స్టంట్‌షోని సూరత్, రాజ్‌కోట్, అహ్మదాబాద్, కాంచీపురం, కోయంబత్తూర్, చెన్నయ్, విజయ్‌పూర్, లక్నో, ఇండోర్, జబల్‌పూర్, ఔరంగాబాద్, జమ్ము, జలంధర్, జోధ్‌పూడర్, వారణాసి, ఇండోర్, రాంచి, జంషెడ్‌పూర్, జల్‌గావ్, చిప్లన్, ధూలె మరియు మరెన్నో నగరాల్లో నిర్వహించారు. కెటిఎం అభిమానులు విస్త ృత శ్రేణి కెటిఎం బైక్స్‌ని కెటిఎం షోరూమ్, స్పెన్సర్స్ పిఠాపురం రోడ్ ఎదురుగా, సర్పవరం జంక్షన్, కాకినాడ ఆంధ్రప్రదేశ్ వద్ద కొనుగోలు చేయవచ్చు.

నాల్గువ రోజు జన్మభూమి – మాఊరు

కాకినాడ, మనం న్యూస్: జిల్లాలో నాలుగు రోజులుగా జరుగుతున్న 5వ విడత జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో 558 గ్రామపంచాయతీలు, 205 పట్టణ వార్డులలో వెరసి మొత్తం 763 గ్రామసభలు విజయవంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. సంక్షేమాల పంపిణీలో భాగంగా ఈ గ్రామ సభల ద్వారా 5,374మందికి రేషన్ కార్డులు, 39,713 మందికి ఉపకారవేతనాలు, 176 మందికి ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. చంద్రన్న బీమా పథకం ద్వారా 23కోట్ల 89 లక్షల మేరకు భీమా క్లెయిమ్ పరిహారాలను పంపిణీ చేయగా, కార్మిక శాఖ ద్వారా 43,266 మందికి 42 కోట్ల 30 లక్షల మొత్తం మేరకు ఉపకారవేతనాలు అందించామన్నారు. గ్రామ, వార్డు సభల సందర్భంగా నిర్వహించిన 763 ఆరోగ్య శిభిరాలలో 35,604 మంది హాజరయ్యారని, వీరిలో 34,784 మందికి మందులు పంపిణీ చేసి 209 మందికి ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు గుర్తించామన్నారు. అలాగే 636 పశువైద్య శిభిరాలు నిర్వహించి 52,176 పశువులకు చికిత్సలు, 29,363 గొర్రెలకు, 14,164 దూడలకు నట్టల మందు అందిం చామన్నారు. జన్మభూమి కార్యక్రమాల్లో నిర్వహించిన చర్చావేదికలు, అవగాహనా కార్యక్రమాలకు 98,090 మంది హాజరు కాగా, 19,766 మంది ఆటలు, రంగోలీ పోటీల లోను, 12,421 మంది సాహిత్య, సాంస్క తిక కార్యక్ర మాల్లోను ఉత్సాహంగా పాల్గొన్నారని, వీటిలో విజేతలుగా నిలిచిన 4,832 మందికి జ్ఞాపికలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే వివిధ అంశాలలో నిర్వహించిన 2,607 పోటీలలో పాల్గొన్న 4,502 మందికి బహుమతులు అందజేసారని తెలియజేశారు. ఈ సభలకు రాష్ట్ర ఆర్ధిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, శాసన మండలి ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రమణ్యం, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొని పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారని తెలిపారు. 2వ తేది నుండి జరుగుతున్న జన్మభూమి – మాఊరు కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు గ్రామ సభలకు హాజరుతో గ్రామ సభలు విజయవంతమైయ్యాయుని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.